ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

ఉదయం ★★ Telephone : 4343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు 121430

వెలువడింది "జయశ్రీ" మార్చి సంచిక
సచిత్ర మాస పత్రిక
ఈ సంచికనుండి ప్రసిద్ధ రచయిత్రి శ్రీమతి ముప్పాళ రంగనాయకమ్మ గారి నవల "అంధకారంలో" సీరియల్ ప్రారంభం.
ఈ సీరియల్ నవలా చరిత్రలోనే కొత్త చరిత్ర సృష్టించగలదనే భావిస్తున్నాము. ప్రతులకు నేడే మీ గ్రామంలో గల న్యూస్ ఏజంటును అడగండి. లేదా చందా పైకంతో నేరుగా మారు వ్రాయండి.
వివరములకు: మేనేజర్, జయశ్రీ, విజయవాడ-2.

సంపుటి 10 :: సంచిక 241 | విజయవాడ, మార్చి 6, 1970 శుక్రవారం | 6 పేజీలు :: 12 పైసలు

బెంగాల్‌లో శాంతిభద్రతలు క్షీణించడంపట్ల కేంద్రం ఆందోళన

పరిస్థితి మెరుగుపరచడంలో రాష్ట్రానికి సహాయం చేయగలమని ముఖ్యమంత్రికి తెలిపినట్టు రాజ్యసభలో శ్రీ చవాన్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 5—

పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతల పరిస్థితి క్షీణించడం పట్ల తన ఆందోళనను రాష్ట్ర ముఖ్యమంత్రికి ఇటీవల తెలియజేసినట్టు, పరిస్థితిని మెరుగుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం సహాయం చేయగలదని తాను చెప్పినట్టు హోంమంత్రి శ్రీ చవాన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

అస్సాంలోని ఉగ్రవాదులకు చైనా కొద్ది సంఖ్యలో ఆయుధాలు, మందుగుండుసామగ్రి సమకూర్చుతున్నట్టు, వారికి పశ్చిమ బెంగాల్‌లోని ఉగ్రవాదులకు సంబంధాలు ఉన్నట్టు కేంద్రప్రభుత్వానికి సమాచారం అందిందని ఆయన తెలియజేశారు.

అయితే, ఆ సమాచారం తమకు తెలియదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తెలియజేసింది.

పశ్చిమ బెంగాల్‌లో శాంతి భద్రతల పరిస్థితి క్షీణించడంపట్ల కేంద్ర ప్రభుత్వం ఆందోళన చెందుతున్నదని కూడా హోమ్ మంత్రి చెప్పారు.

శ్రీ ఏ.జి. కులకర్ణి, మరి ఇద్దరు సభ్యులు యిచ్చిన సావధాన తీర్మానానికి సమాధానంగా శ్రీ చవాన్ ఒక ప్రకటనచేస్తూ, పశ్చిమ బెంగాల్‌లోని ఉగ్రవాదులకు చైనా, పాకిస్తాన్ నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు సరఫరా అవుతున్నట్టు తమకు సమాచారమేదీ లేదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తెలియజేసిందని, అయినప్పటికీ, నాగపట్టినం నుంచి అస్సాంలోని ఉగ్రవాదులకు కొద్దిపాటి సంఖ్యలో ఆయుధాలు, మందుగుండు సామాను అందుతున్నట్టు, అస్సాంలోని ఉగ్రవాదులకు, పశ్చిమ బెంగాల్‌లోని ఉగ్రవాదులకు సంబంధాలు ఉన్నట్టు కేంద్ర ప్రభుత్వానికి సమాచారం అందిందని శ్రీ చవాన్ చెప్పారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి గత ఫిబ్రవరి ఎనిమిదవ తేదీన తనను కలసుకుని, రాష్ట్రంలోని పరిస్థితిని గురించి వివరించారని, ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించడం పట్ల తన తీవ్ర ఆందోళన ఆయనకు తెలియజేసినట్టు, పరిస్థితిని మెరుగుపర్చడానికి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం అన్నివిధాల సహాయం చేస్తుందని హామీ యిచ్చినట్టు శ్రీ చవాన్ తెలియజేశారు.

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన వ్యవహారవాతావరణం ఉన్నదని, కాని, ఈ విషయంలో జాగ్రత్తగాను, ఆలోచన పూరితంగాను వ్యవహరించవలసి ఉందని శ్రీ చవాన్ చెప్పారు.

సావధాన తీర్మానంపై వచ్చిన అనేక ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ, అది తీవ్ర

(మిగతా 4 వ పేజీలో)

కట్నాల పిశాచికి మరొకని బలి

రూన్సీ మార్చి 5—కట్నాల పిశాచికి మరిఒక వ్యక్తి బలిఅయ్యాడు. వివాహం జరగబోతున్న సమయంలో ఈ దుస్సంఘటన జరిగింది.

రూన్సీ జిల్లాలోని మౌర్నిపూర్‌కు చెందిన 50 సంవత్సరాల వయస్సు గల మధురాప్రసాద్ గత సోమవారం నాడు ఉరిపోసుకుని చనిపోయినట్టు ఇక్కటకు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది. పెండ్లివారు వచ్చినప్పుడు, తాను పెండ్లి కుమారునికి యిస్తానన్న కట్నంసొమ్ము సమకూర్చలేక పోయినందున ఆయన ఉరిపోసుకుని చనిపోయినట్టు తెలుస్తున్నది.

రొడీషియాలో బ్రిటన్ జోక్యం

ఐక్యరాజ్యసమితి కమిషన్ విజ్ఞప్తి

న్యూయార్క్, మార్చి 5— రాజ్యాంగ ఔచిత్యాన్ని కాపాడడానికి రొడీషియాలో వెంటనే జోక్యం చేసికొనవలసిందిగా బ్రిటన్‌ను నిన్న ఐక్యరాజ్య సమితి మానవ స్వత్వాల కమిషన్ కోరింది.

ఈ మేరకు సవరించిన తీర్మానాన్ని కమిషన్ ఆమోదించింది.

రొడీషియాలోని చట్ట విరుద్ధమైన పాలక వర్గం రిపబ్లిక్‌గా ప్రకటించినట్టుగా వెల్లడైన వార్త తనకు జుగుప్స కల్గించినట్టు కమిషన్ తన తీర్మానంలో పేర్కొన్నది.

రొడీషియాలోని చట్టవిరుద్ధమైన ప్రభుత్వాన్ని గుర్తించరాదని అన్ని సభ్యదేశాలకు కమిషన్ తిరిగి విజ్ఞప్తి చేసింది.

శాలిస్బరీలోని నార్వే కాన్సులేట్ మూసివేత

ఆస్లో, మార్చి 5—రొడీషియా లేర్పాటు వర్గం రిపబ్లిక్‌గా ప్రకటించుకున్న కారణంగా శాలిస్బరీలోని తన కాన్సులేట్‌ను మూసివేయడానికి నిన్న నార్వే నిశ్చయించింది.

శాలిస్బరీలోని కాన్సులేట్‌ను రద్దు చేయవలసిందిగా ఆదేశించినట్టు విదేశాంగశాఖ ప్రతినిధి తెలియజేశారు.

శాలిస్బరీలో అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ డెన్మార్క్, స్విట్జర్లాండ్ సమేతంగా పన్నెండు దేశాలకు కాన్సులేట్ కార్యాలయాలు కలవు.

మద్రాసు హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ పి. మాధవన్‌నాయర్ మార్చి అయిదవ తేదీన తన గృహంలో మరణించినట్టు మద్రాసు వార్త.

భక్తులందూ సందర్శించిన సందర్భంలో రాష్ట్రపతి శ్రీ గిరి బదరీనాథ్ దేవాలయాన్ని సందర్శించినప్పటి చిత్రం

ఆంధ్రప్రదేశ్‌లో మైసూర్ పోలీసులు

అసెంబ్లీలో హోం మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5— ఆంధ్రప్రదేశ్‌లోని కుప్పం తాలూకా కార్లగడ్డ గ్రామంలో జనవరి 14 వ తేదీ రాత్రి మైసూరు పోలీసులు కొందరు వ్యక్తులను అరెస్టుచేసిన సంఘటన గురించి శ్రీ డి. వెంకటేశం తెచ్చిన సావధాన తీర్మానంపై హోం మంత్రి శ్రీ వెంగళరావు వివరాలు చెప్పారు.

ఒక కేసులో నేరస్థుని పోలీసులు అరెస్టు చేశారని, అతనితోపాటు నలుగురిని నిర్బంధంలోకి తీసుకొన్నారని, అయితే, వారిని తరువాత విడుదల చేశారని మంత్రి పేర్కొన్నారు.

ఇది సర్వసామాన్యమైన విషయమేనని, ఆందోళన అడుద్దా అవసరంలేదని ఆయన చెప్పారు.

ఆంధ్ర గ్రామంలోకి మైసూరు పోలీసులు అనధికారంగా ప్రవేశించారన్న సభ్యుని వాదనను హోం మంత్రి ఖండించారు.

రాష్ట్రపతి ఎన్నికపై సుప్రీం కోర్టులో విచారణ

కరపత్రంపై రాజ్యసభలో పాయింట్ ఆఫ్ ఆర్డర్

అప్పుడు మంత్రి శ్రీ యూనస్ నిష్క్రమించారని పార్లమెంటు సభ్యుడు శ్రీరామరెడ్డి సాక్ష్యం

న్యూఢిల్లీ, మార్చి 5—

రాష్ట్రపతి ఎన్నికల సందర్భంలో న్యాయ శాఖ ఉపమంత్రి శ్రీ యూనస్‌సలీం అత్యంత దుష్టమైన పర్యవసానాలు పాల్పడినారని ఫిర్యాదు చేస్తూ తాను పాయింట్ ఆఫ్ ఆర్డర్ తేగానే ఆయన రాజ్యసభ నుంచి పలాయనం చిత్తగించారని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. శ్రీరామరెడ్డి నేడు సుప్రీంకోర్టులో చెప్పారు.

రాష్ట్రపతి ఎన్నికను ప్రశ్నిస్తూ పిటిషన్ వేసిన వారిలో ఆయన ఒకరు.

రాష్ట్రపతి ఎన్నికను పోటీ చేస్తున్న శ్రీ సంజీవరెడ్డి వ్యక్తిగత ప్రతిష్ఠపై ఏమర్చలుగల కరపత్రాన్ని శ్రీయూనస్‌సలీం పార్లమెంటు సెంట్రల్ హాలులో పంచిపెడుతున్నారని తాను అప్పటి రాజ్యసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి వయొలెట్ అల్వాను ఫిర్యాదు చేస్తూ సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించినట్టు శ్రీ శ్రీరామరెడ్డి చెప్పారు.

"సభలో నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ తేగానే శ్రీ సలీం పలాయనం చిత్తగించాడు" అని ఆయన విచారణ జరుపుతున్న స్పెషల్ బెంచ్ ముందు సాక్ష్యమిస్తూ పేర్కొన్నారు.

ఈ స్పెషల్‌బెంచ్‌లో అయిదుగురు న్యాయమూర్తులు వున్నారు.

సెంట్రల్ హాలులో కరపత్రాలను పంచిపెట్టబడుతున్నట్టు, పంచిపెడుతున్న వారికి నాయకత్వం వహిస్తున్నట్టు తాను శ్రీమతి అల్వాకు చెప్పినట్టు ఆయన విచారించారు.

ఆ కరపత్రం కాపీని సాక్షి చూపించారు.

ఆ కరపత్రం ఇంటివద్ద సెంట్రల్ హాలులో కూడా స్వీకరించినదేనని శ్రీరామరెడ్డి చెప్పారు.

కె. సి. శర్మ : (దరఖాస్తుదారు తరఫున న్యాయవాది) ఆ కరపత్రం మీద ఎప్పుడు అంది.

శ్రీ రెడ్డి: ఆగస్టు తొమ్మిదవ తేదీన మా ఇంటివద్ద, సెంట్రల్‌హాలులో 11 వ తేదీనో మరెప్పుడో-

శర్మ : సెంట్రల్ హాలులో కరపత్రం పంచిపెట్టబడుతున్నప్పుడు మీరు చూశారా?

రెడ్డి : అవును.

శర్మ : తేదీ చెప్పగలరా?

రెడ్డి : ఆగస్టు 11 వ తేదీ తరువాత ఒకటి. 11-15 తేదీల మధ్యలో రెండవది.

న్యాయమూర్తి సీకిరి: ఈ అయిదు రోజులలోను కరపత్రం పంచిపెడుతూ వున్నట్టు మీరు చూశారా?

రెడ్డి :-అవును.

జస్టిస్ సీకిరి :- ఏ రోజు

రెడ్డి :- 12వ తేదీనో 13వ తేదీనో.

శర్మ:-దానిని మీరు ఎవరిచ్చారు.

రెడ్డి :- శ్రీ యూనస్‌సలీం, శ్రీ శశిభూషణ్.

శర్మ:-ఈ కరపత్రాలు ఎవరికి పంచిపెట్టబడినాయి? ఎవరు పంచిపెట్టారు?

రెడ్డి :-శ్రీయుతులు సలీం, శశిభూషణ్, ఎస్.ఎమ్. బెనర్జీ, మౌలానాఇషాక్, మోహన్ ధారియా ప్రభృతులు, వారి పేర్లను నా పిటిషన్‌లో పేర్కొన్నాను.

శర్మ : దరఖాస్తులోనే పేర్కొన్నారా? లేక తరువాత సమర్పించిన వివరాలలో పొందుపరచారా?

రెడ్డి : సమర్పించేయమని కోరినతరువాత

శర్మ : ఈ కరపత్రం చదివారా?

రెడ్డి : అ... చదివాను.

శర్మ : మీ మనస్సుపై ఈ కరపత్రం ఏ ప్రభావం కలుగజేసింది.

రెడ్డి : అది దుర్బుద్ధితో కూడినదని అనుకొన్నాను. ఇటువంటి కరపత్రాలు రాష్ట్రపతి హోదాకు జరిగే ఎన్నికల సందర్భంలో పంచిపెట్టబడినందుకు దిగ్భ్రమ చెందాను. అధికార దేశాన్ని పరిపాలించ

(మిగతా 4 వ పేజీలో)

సుప్రీంకోర్టుకు శ్రీ గిరి, శ్రీమతి గాంధి దరఖాస్తులు

కోర్టుకు హాజరుకాకుండా తమకు మినహాయింపుఇవ్వాలని

న్యూఢిల్లీ, మార్చి 5— రాష్ట్రపతి శ్రీ గిరి ఎన్నికను సవాలుచేస్తున్న పిటిషన్ విచారణ సందర్భంగా తాము కోర్టుకు హాజరు కాకుండా మినహాయింపు ఇవ్వాలని, కమిషన్ ద్వారా తమ సాక్ష్యాలను తీసుకోవాలని కోరుతూరాష్ట్రపతి శ్రీ గిరి, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు వేర్వేరు దరఖాస్తులు సుప్రీంకోర్టులో దాఖలు చేశారు.

శ్రీ గిరి తరపు సాక్షులుగా శ్రీ గిరి, శ్రీమతి గాంధిని చూపడం జరిగింది.

సివిల్ ప్రొసీజర్ కోడ్ 133 వ సెక్షన్ ప్రకారం లభించే మినహాయింపు రాష్ట్రపతి ఎన్నికలను సవాలుచేసే కేసు సందర్భంలో వర్తించకపోయినప్పటికి తాము అధిష్ఠించి వున్న పదవులదృష్ట్యా తమకు కోర్టులో హాజరుకాకుండా మినహాయింపు ఇవ్వాలని శ్రీ గిరి, శ్రీమతి గాంధి తమ దరఖాస్తులలో కోరారు.

యు. పి. అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్‌పై ఎస్.ఎస్.పి. సభ్యుని దాడి

తమ నాయకుని పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను అనుమతించలేదన్న కారణంగా

శాసనసభ తొమ్మిదవ తేదీ వరకు వాయిదా

లక్నో, మార్చి 5—

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవ్‌పై ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ శివరన్ తివారి నేడు దాడి చేయడంతో సభలో తీవ్రగందర గోళం ఏర్పడింది.

ఆ తర్వాత డిప్యూటీ స్పీకర్ అసెంబ్లీ సమావేశాన్ని తొమ్మిదవ తేదీ వరకు వాయిదా వేశారు.

డిప్యూటీ స్పీకర్‌పై దాడిచేసిన వ్యక్తిని హాస్యగాడు పట్టుకొని సభ వెలుపలికి నెట్టివేశారు.

సభలో తీవ్రగందరగోళం ఏర్పడింది. సభ్యులు పెద్దపెట్టుననినాదాలుచేశారు.

ఆర్థికమంత్రి శ్రీ బర్బీల్‌సింగ్ తన బడ్జెట్టు ప్రసంగాన్ని చదవడం ప్రారంభించినప్పుడు తమ నాయకుడు శ్రీ అనంతరాం జైస్వాల్ పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను సభాధ్యక్షుడు తిరస్కరించడంలో అగ్రహం చెందిన ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ తివారి ఆకస్మికంగా వేదికపైకివచ్చి డిప్యూటీ స్పీకర్‌ను కుర్చీ నుంచి లాగివేశారు

అప్పుడు అసెంబ్లీ సభ్యులలో బి.కె.డి. సభ్యుడు శ్రీ మహీలాల్ వేదికపైకి వెళ్ళి ఎస్. ఎస్. పి. సభ్యుడు నుంచి డిప్యూటీ స్పీకర్‌ను విడిపించడానికి ప్రయత్నించారు.

తమ ఉద్యోగుల పట్ల రాష్ట్రప్రభుత్వం "ప్రేమానురాగాలు"

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5—తమ ఉద్యోగుల పట్ల అభిమానం కలదని రాష్ట్ర ప్రభుత్వం మాటలలో చెబుతూనే, చేతలలో ఎంత వ్యత్యాసం ప్రదర్శిస్తున్నదో. ఇటీవల జరిగిన ఒక ఉదంతం తెలియజేస్తున్నది.

గత నవంబర్‌లో వచ్చిన తుపానుకు గురియైన ఉభయ గోదావరి జిల్లాల ఉద్యోగులు తమకు కలిగిన కష్టనష్టాలను దృష్టిలో పుంచుకొని ఒక నెల జీతం అడ్వాన్సుగాగాని, తాత్కాలిక సహాయంగా గాని ఇవ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఒక నెల జీతం అడ్వాన్సుగా ఇవ్వవచ్చునని పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు డిసెంబర్ 5వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసి, ఆ వెనువెంటనే అడ్వాన్సులు ఇవ్వవద్దనికూడా ఆదేశించింది.

ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వాన్ని తిరిగికోరగా, మొదటి ఉత్తర్వు అమలు జరిపేందుకు తగు కారణాలేవీ కనిపించడంలేదని తు పాను వచ్చిన మూడు మాసాల తరువాత సమాధానం ఇచ్చింది.

ఈ ఉదంతాన్ని రాష్ట్ర ఎన్. జి. ఓల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

విద్యుదీకరణ పథకాల అమలులో తీవ్ర జాప్యం

విద్యుత్ పద్ధులపై చర్చలో పాల్గొంటూ అసెంబ్లీలోని పలువురు సభ్యుల నిశిత విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 5—

గ్రామీణ విద్యుదీకరణ పథకాల అమలులో జరుగుతున్న జాప్యం పట్ల రాష్ట్ర అసెంబ్లీలోని అధికార కాంగ్రెస్ సభ్యులతో సహా అన్ని పక్షాలవారు తీవ్రంగా విమర్శించారు.

విద్యుత్తు పద్ధులపై జరిగిన చర్చలోపున ప్పటికి విద్యుత్తు తలసరి వినియోగం మద్రాసు వంటి రాష్ట్రాలకంటె చాల తక్కువగా వున్నదని ఆయన అన్నారు.

రాయలసీమ ప్రాంతాలలో ప్రతిపలం కనీస హామీలకు సంబంధించిన నిబంధనలు సవరించాలని ఆయన సూచించారు.

"భావి తరాలవారు క్షమించరు"

"విద్యుత్ పథకాల విషయంలో మనం పొందిన వైఫల్యాలకు భావి తరాలవారు మనలను క్షమించరు" అని శ్రీమతి భవనం జయప్రద అన్నారు. కేంద్రం మన పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతున్నదని ఆమె ఆరోపించారు.

హరిజనవాడలకు కనెక్షన్స్ మంజూరు చేయడంలో ప్రతిపలానికి సంబంధించిన నిబంధనను సవరించాలని శ్రీ ఎం. సిహెచ్. నాగయ్య ప్రభుత్వాన్ని కోరారు.

మనకు విద్యుదుత్పాదకశక్తి అధికంగా లభ్యమవుతున్నదని, కాని, పంపిణీ వ్యవస్థ సరిగా లేదని శ్రీ కె. రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

విద్యుత్ ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న అవకతవకలవల్ల ఇతర రాష్ట్రాలను ముప్పెత్తుకో వలసిన అవసరం ఏర్పడుతుందని ఆయన అన్నారు.

మనకు విద్యుదుత్పాదకశక్తి అధికంగా

రాష్ట్ర సరిహద్దుల నిర్ణయానికి కమిషన్

నియమించాలని కేంద్రానికి సిఫారసు చేస్తూ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 5—

ఆంధ్రప్రదేశ్, పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా, తమిళనాడు, మైసూరు మధ్య సరిహద్దులను నిర్ణయించడానికి కమిషన్‌ను నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ, రాష్ట్ర శాసనసభ నేడు ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ అనధికార తీర్మానాన్ని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ టి. సి. రాజన్ ప్రతిపాదించారు.

ఈ సమస్యపై అభిప్రాయం చెప్పాలని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ జి. లచ్చన్న ప్రతిపాదించినప్పటికీ, ముఖ్యమంత్రి మౌనంగా కూర్చున్నారు.

(మిగతా 4 వ పేజీలో)

ప్రకటన

ఇందుమూలముగా ప్రకటించడ మేమనగా ఆంధ్ర షెడ్యూలు ట్రైబ్సు ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంటు కార్పొరేషను లిమిటెడ్, విశాఖపట్నం అనే పేరును "ది గిరిజన్ కో- ఆపరేటివ్ కార్పొరేషను లిమిటెడ్, విశాఖపట్నం-3" అను పేరుగా మార్చబడినది. ఇకముందు కార్పొరేషనుకు ఉత్తర ప్రత్యుత్తరములన్నియు "ది గిరిజన్ కో- ఆపరేటివ్ కార్పొరేషను లిమిటెడ్, విశాఖపట్నం-3" అను చిరునామాకు చేయ ప్రార్థన.

(సం) వి. చంద్రమౌళి,
జనరల్ మేనేజర్.





1970 మార్చి 6 శుక్రవారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర మాఘ బ॥ చతుర్దశి
శతభిషం: రా॥ 2–32 ధనిష్ట: రా॥ 8–29
వర్జ్యం: రా॥ 2–54 నుంచి 4–20 వరకు

* * *

1970 మార్చి 7 శనివారం
శ్రీ సౌమ్యనామ సంవత్సర మాఘ అమావాస్య
అమావాస్య: రా॥ 11–13 శతభిషం: సా॥ 5–53
వర్జ్యం: రా॥ 11–39 నుంచి 1–05 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

శ్రీ నందా వెనుకంజ

అయ్యవార్లంగారు ఏం చేస్తున్నారంటే, చేసిన తప్పులు దిద్దుకుంటున్నారని సామెత. చేసిన తప్పును సకాలంలో గుర్తించి, దిద్దుకోవడం కూడా ఘనతే.

రైల్వే మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా రైల్వే బడ్జెట్‌లో తాము చేసిన పొరపాట్లను దిద్దుకున్నారు. ఇందుకు ఆయనను అభినందించాలి.

మూడవ తరగతి రైలు ప్రయాణాల ఛార్జీలను పెంచుతూ చేసిన ప్రతిపాదనలను శ్రీ నందా ఉపసంహరించుకున్నారు. నిజానికి ఆ ప్రతిపాదనలు అనాలోచితమైనవి. మంత్రి అయిన వారం రోజులలోనే బడ్జెట్‌ను ప్రతిపాదించవలసి వచ్చినందున వాటికి ఆయన బాధ్యత వున్నదో లేదోగాని, మొత్తంపై ఆ ప్రతిపాదనలు పార్లమెంటులోను, వెలుపల అన్ని వర్గాల వారి విమర్శలకు పాత్రమైనాయి.

సామాన్య ప్రజలకు ఏవేవో సౌకర్యాలు, సదుపాయాలు కల్పిస్తామని ఒకవంక గొప్పగా చెప్పుకుంటూ, తిరిగి సామాన్యులపైనే అధిక భారాన్ని పడవేయడం అర్థంలేని పని. అందుచేతనే ఆ భారాన్ని ఉపసంహరించడం అభినందనీయ మవుతున్నది.

మూడవ తరగతి ఛార్జీల పెంపుదలనే కాక, మరి కొన్నింటిని కూడా శ్రీ నందా విరమించారు. మూడవ తరగతి స్లీపర్ ఛార్జీల పెంపుదల, సబర్బన్, నాన్ సబర్బన్ సీజన్ టిక్కెట్ ధరల హెచ్చింపు, ప్లాట్‌ఫారం టిక్కెట్ల పెంపు జరగబోవని ఆయన వెల్లడించారు.

వీటితోపాటు మూడవ తరగతి ఎయిర్ కండిషన్డ్ ఛెయిర్‌కార్ ఛార్జీ పెంపుదలను కూడా విరమించి వుంటే ఆయన మరికొంత వరకు సామాన్య ప్రజలకు సదుపాయం కలగజేసినవారు అయ్యేవారు.

రవాణా రేట్లను పెంచడానికి చేసిన ప్రతిపాదన కూడా అనాలోచితమైనదే. దానివల్ల అనేక ముఖ్యావసర వస్తువుల ధరలు వృథాగా పెరిగిపోతాయి. వీటిలో ఆహార ధాన్యాల, పప్పు ధాన్యాల రవాణా రేట్ల హెచ్చింపును, పాల పార్సెల్ రేట్ల హెచ్చింపును ఆయన విరమించారు. గుడ్డిలో మెల్లగా ఇది కూడా హర్షించదగిందే.

ప్రజాభిప్రాయాన్ని శ్రీ నందా మన్నించినందుకు పార్లమెంటు సభ్యులు సంతోషం వెల్లడించారట. ఇంతకు ముందు ఎన్నడూ కేంద్ర ప్రభుత్వం ఇంతగా ప్రజాభిప్రాయాన్ని శిరసావహించినట్టు నిదర్శనం లేదు. ఇటీవలి వరకు ప్రభుత్వానికి పార్లమెంటులో పూర్తి మెజారిటీ వుండేది. తాము ఆడినది ఆటగా, పాడినది పాటగా చెల్లిపోయేది. ప్రజాభిప్రాయం ఎంత బలంగా వ్యక్తమైనా ప్రభుత్వం ఖాతరుచేయవలసిన అవసరం వుండేది కాదు.

ఇప్పుడు పార్లమెంటులో ప్రభుత్వం బలం తగ్గిపోయింది. రైల్వే బడ్జెట్‌లో సామాన్యులపై వేసిన అదనపు భారాన్ని తాము వ్యతిరేకించగలమని ప్రభుత్వాన్ని సమర్థించే ప్రతిపక్షాలు కూడా హెచ్చరించాయి. దీనితో కొన్ని ప్రతిపాదనలను రైల్వేమంత్రి ఉపసంహరించుకొనక తప్పలేదు. ఆయన ప్రజాభిప్రాయాన్ని మన్నించి రనడంకంటె పార్లమెంటులో తమ ప్రభుత్వాన్ని సమర్థిస్తున్న ప్రతిపక్షాల అభిప్రాయాన్ని శిరసావహించా రనడమే నిజం. ఏ కారణంవల్లనైతేనేమి, తమపై పడనున్న ఒక అదనపు బరువు తొలగిపోవడమే ప్రజలకు కావలసింది. ఇదేవిధంగా ప్రజాభిప్రాయాన్ని మన్నించి ప్రధాని ఇందిరాగాంధీకూడా జనరల్ బడ్జెట్‌లో పంచదార, కిరోసిన్ మొదలైన నిత్యావసర వస్తువులపై ప్రతిపాదించిన పన్ను హెచ్చింపులను కూడా ఉపసంహరించుకుంటే సామాన్య ప్రజలు సంతోషిస్తారు.

ఈ విధంగా కొన్ని ప్రతిపాదనలను ఉపసంహరించుకోవడం వల్ల రైల్వే బడ్జెట్‌లో అంచనా వేసిన 39 కోట్ల అదనపు ఆదాయంలో 13 కోట్లు తగ్గిపోతుందని శ్రీ నందా ప్రకటించారు. రైల్వేల అభివృద్ధి కార్యక్రమానికి ఇది కొంత విఘాతం కల్పిస్తుందని కూడా ఆయన అన్నారు. ఇది నిజమే కావచ్చుగాని, ఏ అభివృద్ధి అయినా సామాన్య మానవునికి సదుపాయాలు, సౌకర్యాలు సమకూర్చడానికే గదా? మోయలేనంత బరువు మోపుతూ అదే అభివృద్ధి అనుకోమంటే దాన్ని ఎవరు హర్షించగలరు?

రాజ్యసభ ఎన్నికలు

ప్రతిపక్ష కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 5— ప్రతిపక్ష కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు రాజ్యసభ ద్వైవార్షికపు ఎన్నికలలో బీహార్ నుంచి ప్రస్తుత సభ్యుడు చౌధరీ ఎ. మహమ్మద్‌ను అభ్యర్థిగా నిలబెట్టడానికి నిన్న నిర్ణయించింది.

వచ్చే నెలలో రాజ్యసభ్య సభ్యత్వం గడువు పూర్తి కానున్న 75 మందిలో పన్నెండు మంది వాళ్ళ సభ్యులు వున్నారు.

పార్లమెంటరీ బోర్డు తిరిగి మార్చి 11 వ తేదీన ఇక్కడ సమావేశమై మిగిలిన అభ్యర్థులను నిర్ణయిస్తుంది.

ఇప్పటి సభ్యులలో తొమ్మండుగురు తిరిగి ఎన్నిక కాగలరని పార్టీ విశ్వసిస్తున్నట్లు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ తెలియజేశారు. రాజ్యసభలో ఏడవీకాలం పూర్తికానున్న స్థానాలలో 43 అధికార పక్షానికి చెందినవని, వాటిలో కొన్నింటిని తమ పార్టీ పశ్చిమబంగాలదని కూడా తాము ఆశిస్తున్నామని శ్రీ సాదిక్ అలీ చెప్పారు.

రాజస్థాన్, ఒరిస్సా మహారాష్ట్ర నుంచి భర్తీకావలసిన స్థానాలను గెలుచుకొనడం అసమానాన్నదమని ప్రతిపక్ష కాంగ్రెసు వర్గాలు భావిస్తున్నాయి.

ఆరేళ్ళ క్రితం రాజస్థాన్ నుంచి ఎన్నికైన శ్రీ సాదిక్ అలీ ఈ సారి భాయంగా ఎన్నికయ్యే అవకాశంగల మరొక రాష్ట్రం నుంచి పోటీచేయవచ్చునని భావిస్తున్నాయి.

ప్రతిపక్షం కాంగ్రెసుకు మిగలిన వోట్లు గల రాష్ట్రాలలో ఇతర పార్టీలతో తగు సర్దుబాట్లు చేసికొనడానికి స్థానిక నాయకులకు అవకాశం కల్పించాలని కూడా పార్లమెంటరీబోర్డు నిశ్చయించింది.

అయితే, శాసనసభలలో, వాటి వెలుపల ఇతర పార్టీలతో కలిసి పనిచేసే విస్తృత సమస్య గురించి మార్చి నెల మధ్యలో సమావేశమైనప్పుడే వర్కింగ్ కమిటీ చర్చిస్తుంది.

పార్లమెంటరీ బోర్డు

సూచన

ఎరువుల వ్యవహారాలపై ఇంకా వివరాలు చెప్పడంలో మంత్రి ఏపలం కావడంతో శాసనసభ్యులతో కమిటీని నియమించాలని శ్రీ రత్నసభాపతి నేడు సూచించారు.

ఆయన చేసిన సూచనను ప్రతిపక్ష నాయకుడు శ్రీరామచంద్రారెడ్డి బలపరచారు.

ఇటువంటి కమిటీని ఇదివరకు నియమించబడిన సంప్రదాయాన్ని చూపించినట్టయితే సభ్యుల విజ్ఞప్తిని పరిశీలించగలనని స్పీకర్ హామీ నిచ్చారు.

అయితే, రెండు అంశాలు తెలుసుకొనడానికి ప్రతిపక్ష సభ్యులు ప్రయత్నించారు.

లైసెన్సులు మంజూరుచేస్తున్న ఉత్తరపులపై మంత్రి సంతకం చేశారా లేక వ్యవసాయ శాఖ డైరెక్టర్ సంతకం చేశారా అన్నది మొదటి అంశం; కడప, గుంటూరు కృష్ణాజిల్లాల కంపెనీలకే లైసెన్సులు ఎందుకు ఇచ్చారో తెలుసుకొనడం రెండవ అంశం.

తనకు లభించిన సమాచారాన్నంతా సభకు సమర్పించానని మాత్రమే మంత్రి పదే పదే వక్కాణించారు.

రెండు రోజులు కైనా ఇచ్చినా సమగ్రమైన విషయ సేకరణ లేకుండా సభకు మంత్రి ఎందుకు వచ్చారని శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు అడిగారు.

మద్రాసు నుంచి వచ్చిన ఎరువులు ఆయా జిల్లాలలో అమ్మకం జరిగినదీ లేనిదీ ప్రభుత్వం తెల్సుకొన్నదా అని శ్రీ ప్రగడ కోటయ్య కోరారు.

వేరే ప్రశ్న వేయవలసిందని మంత్రి కోరారు.

సైలెన్సుల మంజూరు ఉత్తరువుపై ఎవరు సంతకాలు చేశారని అడుగగా, డైరెక్టర్‌కు, మంత్రికి సంయుక్తంగా బాధ్యత వున్నదని చెప్పారు.

శ్రీ కాజ రామనాథం అడిగిన ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానం చెబుతూ, ప్రయివేట్ డీలర్ల ద్వారా ఎరువుల పంపిణీని ఏర్పాటుచేసిన తరువాత పరిస్థితి ఏమైనా కుదుటపడిందేమో చెప్పవలాలని శ్రీ కాకాని తెలియజేశారు.

అన్ని జిల్లాలలోను ఎరువుల పంపిణీ ఒకే విధంగా లేదని శ్రీ పూల సుబ్బయ్య ఆరోపించాడు.

ఏ అర్హతలపై ఎరువులను మంజూరు చేస్తున్నారని శ్రీ సుబ్బయ్య అడిగారు.

ఎవరు దరఖాస్తు చేస్తే వారికి అప్పటి వున్న పరిస్థితులను దృష్టిలో వుంచుకొని లైసెన్సులు మంజూరుచేసినట్టు మంత్రి పేర్కొన్నారు.

పంపిణీపై వివాదం

పంపిణీ ఒకే విధంగా ఎందుకు లేదని శ్రీ స్వర్ణ వేమయ్య, శ్రీ కె. గోవిందరావు అడిగిన ప్రశ్నకు కూడా మంత్రి అదే సమాధానం చెప్పారు.

కేటాయించబడిన జిల్లాలకు ఎరువుల రవాణా జరుగనే లేదని శ్రీ రత్నసభాపతి ఆరోపించారు.

రవాణా ఖర్చుల క్రింద పెద్ద మొత్తాలను తీసుకొన్న పంపిణీదారులు ఎరువులను అమ్ముకొన్నారని కూడా ఆయన అన్నారు.

ఒకే పేరుగల ఒక కంపెనికి లైసెన్సులు మంజూరుచేయబడినాయని, కంపెనీ మూడు అడ్రసులు ఇచ్చిందని, దాని అర్థం యజమాని ఒక్కడే అని కాదని శ్రీ కాకాని సమాధానం చెప్పాడు.

మంత్రి చెప్పిన సమాధానాలలోని నిరర్థకత గురించి శ్రీ కోన ప్రభాకరరావు, రత్న సభాపతి స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు.

"ఇలా కొనసాగితే ప్రశ్నోత్తరాలకాలం నిష్ప్రయోజనకర మవుతుంది" అని వారు అన్నారు.

ఊరు పేరు లేని కంపెనీ

వరంగల్లు జిల్లాలో కూడా ఒక ఊరుపేరు లేని కంపెనీకి లైసెన్సు ఇచ్చినట్టు ప్రతిపక్షం నాయకుడు శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

ప్రభుత్వం చర్యకు నిరసన చెబుతూ జిల్లా పరిషత్ ఆమోదించిన తీర్మానాన్ని కూడా ఆయన పేర్కొన్నారు.

ఈ విషయంపై చర్య గైకొనడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమైందని శ్రీ రామచంద్రారెడ్డి అడిగారు.

తమ రికార్డులలో వున్న సమాచారం ప్రకారం కంపెనీ వున్నట్టు మంత్రి ఉద్ఘాటించారు.

ఈ విషయంలో సభా గౌరవం మిళితమై వున్నది కనుక మొత్తం వ్యవహారాన్ని దర్యాప్తు జరిపించడానికి కమిటీని వేయాలని ప్రతిపక్షం నాయకుడు కోరారు.

స్పీకర్ హామీ

ఇటువంటి కమిటీ ఇదివరకు ఎన్నడైనా నియమించబడి వుంటే, అటువంటి సంప్రదాయాన్ని చూపించితే విజ్ఞప్తిని తప్పక పరిశీలించగలనని స్పీకర్ చెప్పారు.

అటువంటి సంప్రదాయం అంటూ అసలు లేకపోయినా అభ్యర్థనను మన్నించి సంప్రదాయాన్ని నెలకొల్పవచ్చునని డాక్టర్ టి.వి.యస్. చలపతిరావు సూచించారు.

శ్రీ చప్పిడి వెంగయ్య వేసిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ కర్నూలు జిల్లాలో 60 వేల రూపాయలు విలువగల వ్యవసాయ సరుకులు పేరుకుపోయిన వివరాలను చెప్పారు.

డిపో గుమస్తాపై చర్య గైకొన్నట్టు మంత్రి పేర్కొన్నారు.

సరకు గల్లంతు

శ్రీ స్వర్ణ వేమయ్య అడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ గుంటూరుజిల్లా రెంటచింతలలో లక్షన్నర రూపాయలు విలువగల ఎరువులు డిపోనుంచి మాయమైనాయని, దీనికి బాధ్యుడని అనుమానించబడిన గోడౌన్ కీపర్‌ను సస్పెన్షన్‌లో వుంచినట్టు ఆయన చెప్పారు.

గోడౌన్ కీపర్‌కు చెందిన ఇల్లు మూడు నెలల ఎకరాల భూమికి కొన్ని షరతులపై అటాచ్‌మెంట్ తెచ్చినట్టు కూడా ఆయన పేర్కొన్నారు.

కలెక్టర్ దర్యాప్తు చేస్తున్నట్టు మంత్రి తెలియజేశారు.

1967-69 లో ఎరువుల కేటాయింపు వ్యవహారం

దర్యాప్తుకు ఎం.ఎల్.ఏ.ల కమిటీ నియామకం

ప్రతిపాదనపై స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 5—

1967 నుంచి 69 వరకు ఎరువుల పంపిణీలో జరిగిన వ్యవహారాలపై దర్యాప్తు జరిపించడానికి శాసనసభ్యుల కమిటీని ఏర్పరచాలని ప్రతిపక్షం చేసిన విజ్ఞప్తిని పరిశీలించగలమని స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి నేడు హామీ ఇచ్చారు.

వ్యవసాయ మంత్రి శ్రీ కాకానిని సుమారు అరగంటసేపు ప్రతిపక్ష సభ్యులు పెక్కు అనుబంధ ప్రశ్నలు గుచ్చి గుచ్చి అడిగిన తరువాత కమిటీని వేయాలని కోరారు.

సభలో చేసిన ప్రకటనలో పేర్కొన్న సంగతులనుమించి ఇంకా వివరాలను తెలుసుకొనడంలో సభ్యులు విఫలులైనారు.

మూడు జిల్లాలలో ఎరువుల వ్యాపారం చేయడానికి మూడు కంపెనీలకు అనుమతి ఇచ్చారు. ఆ కంపెనీల యజమానులపేర్లు ఎందుకు తెలియజేయడం లేదని స్వతంత్ర పార్టీ ఉపనాయకుడు శ్రీ రత్నసభాపతి విమర్శించారు.

ఆయన వాదన ప్రకారం అప్పటి వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డికి ఆ కంపెనీలలో వాటా వున్నది. అయితే, శ్రీ రత్నసభాపతి వారి పేర్లనుమాత్రం వెల్లడిచేయలేదు.

నిజానికి ఈ ప్రశ్న మంగళవారంనాడే వచ్చింది. అయితే, మంత్రి ఇచ్చిన సమాధానాలకు సభ్యులు అసంతృప్తి చెందారు. తరువాత ఈ ప్రశ్నను డిప్యూటీ స్పీకర్ వాయిదా వేశారు.

సూచన

ఎరువుల వ్యవహారాలపై ఇంకా వివరాలు చెప్పడంలో మంత్రి ఏపలం కావడంతో శాసనసభ్యులతో కమిటీని నియమించాలని శ్రీ రత్నసభాపతి నేడు సూచించారు.

ఆయన చేసిన సూచనను ప్రతిపక్ష నాయకుడు శ్రీరామచంద్రారెడ్డి బలపరచారు.

ఇటువంటి కమిటీని ఇదివరకు నియమించబడిన సంప్రదాయాన్ని చూపించినట్టయితే సభ్యుల విజ్ఞప్తిని తప్పక పరిశీలించగలనని స్పీకర్ హామీ నిచ్చారు.

అయితే, రెండు అంశాలు తెలుసుకొనడానికి ప్రతిపక్ష సభ్యులు ప్రయత్నించారు.

లైసెన్సులు మంజూరుచేస్తున్న ఉత్తరుపులపై మంత్రి సంతకం చేశారా లేక వ్యవసాయ శాఖ డైరెక్టర్ సంతకం చేశారా అన్నది మొదటి అంశం; కడప, గుంటూరు కృష్ణాజిల్లాల కంపెనీలకే లైసెన్సులు ఎందుకు ఇచ్చారో తెలుసుకొనడం రెండవ అంశం.

తనకు లభించిన సమాచారాన్నంతా సభకు సమర్పించానని మాత్రమే మంత్రి పదే పదే వక్కాణించారు.

రెండు రోజులు కైనా ఇచ్చినా సమగ్రమైన విషయ సేకరణ లేకుండా సభకు మంత్రి ఎందుకు వచ్చారని శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు అడిగారు.

మద్రాసు నుంచి వచ్చిన ఎరువులు ఆయా జిల్లాలలో అమ్మకం జరిగినదీ లేనిదీ ప్రభుత్వం తెల్సుకొన్నదా అని శ్రీ ప్రగడ కోటయ్య కోరారు.

వేరే ప్రశ్న వేయవలసిందని మంత్రి కోరారు.

సైలెన్సుల మంజూరు ఉత్తరుపుపై ఎవరు సంతకాలు చేశారని అడుగగా, డైరెక్టర్‌కు, మంత్రికి సంయుక్తంగా బాధ్యత వున్నదని చెప్పారు.

శ్రీ కాజ రామనాథం అడిగిన ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానం చెబుతూ, ప్రయివేట్ డీలర్ల ద్వారా ఎరువుల పంపిణీని ఏర్పాటుచేసిన తరువాత పరిస్థితి ఏమైనా కుదుటపడిందేమో చెప్పవలాలని శ్రీ కాకాని తెలియజేశారు.

అన్ని జిల్లాలలోను ఎరువుల పంపిణీ ఒకే విధంగా లేదని శ్రీ పూల సుబ్బయ్య ఆరోపించాడు.

ఏ అర్హతలపై ఎరువులను మంజూరు చేస్తున్నారని శ్రీ సుబ్బయ్య అడిగారు.

ఎవరు దరఖాస్తు చేస్తే వారికి అప్పటి వున్న పరిస్థితులను దృష్టిలో వుంచుకొని లైసెన్సులు మంజూరుచేసినట్టు మంత్రి పేర్కొన్నారు.

పంపిణీపై వివాదం

పంపిణీ ఒకే విధంగా ఎందుకు లేదని శ్రీ స్వర్ణ వేమయ్య, శ్రీ కె. గోవిందరావు అడిగిన ప్రశ్నకు కూడా మంత్రి అదే సమాధానం చెప్పారు.

కేటాయించబడిన జిల్లాలకు ఎరువుల రవాణా జరుగనే లేదని శ్రీ రత్నసభాపతి ఆరోపించారు.

రవాణా ఖర్చుల క్రింద పెద్ద మొత్తాలను తీసుకొన్న పంపిణీదారులు ఎరువులను అమ్ముకొన్నారని కూడా ఆయన అన్నారు.

ఒకే పేరుగల ఒక కంపెనికి లైసెన్సులు మంజూరుచేయబడినాయని, కంపెనీ మూడు అడ్రసులు ఇచ్చిందని, దాని అర్థం యజమాని ఒక్కడే అని కాదని శ్రీ కాకాని సమాధానం చెప్పాడు.

మంత్రి చెప్పిన సమాధానాలలోని నిరర్థకత గురించి శ్రీ కోన ప్రభాకరరావు, రత్న సభాపతి స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు.

"ఇలా కొనసాగితే ప్రశ్నోత్తరాలకాలం నిష్ప్రయోజనకర మవుతుంది" అని వారు అన్నారు.

ఊరు పేరు లేని కంపెనీ

వరంగల్లు జిల్లాలో కూడా ఒక ఊరుపేరు లేని కంపెనీకి లైసెన్సు ఇచ్చినట్టు ప్రతిపక్షం నాయకుడు శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

ప్రభుత్వం చర్యకు నిరసన చెబుతూ జిల్లా పరిషత్ ఆమోదించిన తీర్మానాన్ని కూడా ఆయన పేర్కొన్నారు.

ఈ విషయంపై చర్య గైకొనడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమైందని శ్రీ రామచంద్రారెడ్డి అడిగారు.

తమ రికార్డులలో వున్న సమాచారం ప్రకారం కంపెనీ వున్నట్టు మంత్రి ఉద్ఘాటించారు.

ఈ విషయంలో సభా గౌరవం మిళితమై వున్నది కనుక మొత్తం వ్యవహారాన్ని దర్యాప్తు జరిపించడానికి కమిటీని వేయాలని ప్రతిపక్షం నాయకుడు కోరారు.

స్పీకర్ హామీ

ఇటువంటి కమిటీ ఇదివరకు ఎన్నడైనా నియమించబడి వుంటే, అటువంటి సంప్రదాయాన్ని చూపించితే విజ్ఞప్తిని తప్పక పరిశీలించగలనని స్పీకర్ చెప్పారు.

అటువంటి సంప్రదాయం అంటూ అసలు లేకపోయినా అభ్యర్థనను మన్నించి సంప్రదాయాన్ని నెలకొల్పవచ్చునని డాక్టర్ టి.వి.యస్. చలపతిరావు సూచించారు.

శ్రీ చప్పిడి వెంగయ్య వేసిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ కర్నూలు జిల్లాలో 60 వేల రూపాయలు విలువగల వ్యవసాయ సరుకులు పేరుకుపోయిన వివరాలను చెప్పారు.

డిపో గుమస్తాపై చర్య గైకొన్నట్టు మంత్రి పేర్కొన్నారు.

సరకు గల్లంతు

శ్రీ స్వర్ణ వేమయ్య అడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తరమిస్తూ గుంటూరుజిల్లా రెంటచింతలలో లక్షన్నర రూపాయలు విలువగల ఎరువులు డిపోనుంచి మాయమైనాయని, దీనికి బాధ్యుడని అనుమానించబడిన గోడౌన్ కీపర్‌ను సస్పెన్షన్‌లో వుంచినట్టు ఆయన చెప్పారు.

గోడౌన్ కీపర్‌కు చెందిన ఇల్లు మూడు నెలల ఎకరాల భూమికి కొన్ని షరతులపై అటాచ్‌మెంట్ తెచ్చినట్టు కూడా ఆయన పేర్కొన్నారు.

కలెక్టర్ దర్యాప్తు చేస్తున్నట్టు మంత్రి తెలియజేశారు.

పారిశ్రామిక రంగానికి స్వర్గీయ రామకృష్ణ సేవ

ఎనలేనిదని జయంతి సభలో వక్తల ప్రస్తుతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) ఉయ్యూరు, మార్చి 4—

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధికి శ్రీ వెలగపూడి రామకృష్ణ ఎనలేని కృషి చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయమైనవని సిరీస్ అధినేత శ్రీ జి. ఎస్. రాజు నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన శ్రీ వి. రామకృష్ణ 75 వ జయంతి సభకు అధ్యక్షత వహిస్తూ పేర్కొన్నారు.

శ్రీ రామకృష్ణ దేశానికి సేవ చేశారని, వారు ధన్యులై ప్రజలను ధన్యులను గావించారని అన్నారు.

శ్రీ వెలగపూడి రామకృష్ణ 75వ జన్మదినోత్సవం ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆధ్వర్యాన ఉయ్యూరు పందదార ఫ్యాక్టరీ ఆవరణలో జరిగినది. పందదార ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ అధ్యక్షులు శ్రీ చొప్పరపు సుబ్బారావు స్వాగతం చెపుతూ, శ్రీ రామకృష్ణ కె. సి. పి. కి యజమాని అయినా, కార్మికులలో కార్మికుడుగా వ్యవహరించేవారని అన్నారు.

శ్రీ వెలగపూడి రామకృష్ణ తైలవర్ణ చిత్రాన్ని శ్రీ జి. ఎస్. రాజు కె. సి. పి. కార్యాలయంలో ఆవిష్కరించారు.

విజయవాడ సర్కిల్ పి.డబ్ల్యు.డి. సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఎ. వి. రాఘవరాజు గత 25 సంవత్సరాలుగా కె.సి.పి. లో పని చేస్తున్న పన్నెండు మంది పనివారలకు కంపెనీ తరఫున రిస్టు వాచీలను బహూకరించారు.

పండిత పెనుమర్తి సత్యనారాయణరాజు బుర్రకథగా రచించిన శ్రీ వెలగపూడి రామకృష్ణజీవితచరిత్రను విజయవాడస్పోర్ట్సెస్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఎం. ఎల్. స్వామి ఆవిష్కరించారు.

పండిత సత్యనారాయణరాజు తామురచించిన శ్రీ రామకృష్ణ జీవిత చరిత్రను కె.సి.పి. ప్లాంట్ మేనేజర్ శ్రీ ఎం. సీతారామారావుకు అంకితం ఇచ్చారు. ఇంజనీర్ శ్రీ ఎం. ఎల్. స్వామి రచయితను నూతన వస్త్రాలతో సన్మానించారు.

ప్లాంటు మేనేజర్ శ్రీ ఎం. సీతారామారావు కంపెనీ పాలకవర్గం తరఫున సభకు వచ్చిన వారికి వందనాలు సమర్పిస్తూ, శ్రీ రామకృష్ణ జీవించి వున్నప్పుడు జన్మదినోత్సవాలు జరుపుకునే భాగ్యం కలుగలేదని షష్టిపూర్తిని మాత్రమే జరుపుకున్నారని అన్నారు.

శ్రీ రామకృష్ణ కష్టించి పనిచేసే వారని 80 వేల మూలధనంతో 14 కోట్ల రూపాయలు విలువచేసే ఫ్యాక్టరీలను నిర్మాణం చేశారని అన్నారు. త్వరలోనే రామకృష్ణ శిలావిగ్రహాన్ని రాష్ట్రపతి శ్రీ గిరి ఫ్యాక్టరీ ఆవరణలో ఆవిష్కరింపగలరని తెలియజేశారు.

శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు వందన సమర్పణం చేశారు.

అనంతరం శ్రీ రామకృష్ణ జీవిత చరిత్ర బుర్రకథగా వర్కర్లు, యూనియన్ సభ్యులు చెప్పారు. వారికి శ్రీ జి. ఎస్. రాజు మెడల్సు బహూకరించారు.

ఎస్. ఎస్. పి. నాయకత్వం

నియంత్రృత్వ ధోరణి

తొమ్మిదిమంది ఎం. పి.ల హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 5— సంయుక్త సోషలిస్టుపార్టీ నియంత్రృత్వ నాయకత్వం క్రింద వున్నదని ఆందోళన వెలిబుచ్చుతూ ఇది కొనసాగిన పక్షంలో తీవ్రంగా చీలిక రావచ్చునని తొమ్మిదిమంది పార్లమెంటు సభ్యులు నిన్నటిక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆ ప్రకటనపై ఈ క్రింది వారు సంతకాలు చేశారు. శ్రీయుతులు ఎస్. ఎం. జోషి. విహోల్‌సింగ్. మహారాజ్ సింగ్ భారతి, జి. అలీఖాన్, కాదర్ వస్వాన్, శివచంద్రరూ.

పౌరసరఫరాల శాఖ

ఈ ఏడాది విద్యుత్‌కు పెద్ద కొరత

ప్రస్తుతం వున్న శక్తికన్నా అవసరాలు ఇదివరకే మించిపోయాయి కనుక ఈ సంవత్సరం ద్వితీయార్థం నుంచి రాష్ట్రంలో విద్యుత్ కొరత ఏర్పడుతుందని, మంత్రి పేర్కొన్నారు.

విద్యుత్ బోర్డు నడుపుతున్న ప్రస్తుత పథకాల గురించి ఆయన క్లుప్తంగా వివరించారు.

వచ్చే ఏడాది బడ్జెట్‌కోసం 13 లక్షల 48 వేల రూపాయల ఖర్చుతో ఏర్పరచబోయేనూతన పథకాలనుమంత్రి శ్రీనాయుడు తెలియజేశారు.

గ్రామీణ విద్యుదీకరణ పథకాన్ని ఈ సంవత్సరంలోనే అవరణతోకి తేవాలని ప్రతిపాదించబడినట్టు. ఈ పథకం క్రింద గ్రామాలలోని 500 పంపుసెట్లకు విద్యుత్ సరఫరా జరుగుతుందని ఆయన చెప్పారు.

ఈ ఆర్థిక సంవత్సరాంతానికి తలసరి వినియోగం 61 యూనిట్లకు పెరుగుతుందని ఆయన తెలియజేశారు.

విద్యుత్ వనరుల శక్తిని పెంచడానికి ప్రభుత్వం కాయకక్షల కృషిచేస్తున్నదని, ప్రభుత్వం చేసే ప్రయత్నాలు కార్మికులు, వ్యవసాయదారులు ధన, వస్తురూపంలో చేసే సహాయంపై ఆధారపడి వుందని శ్రీ కృష్ణమూర్తి నాయుడు చెప్పారు.

పొదంపాడు వద్ద గోదావరి జలాల పంపిణీ

ట్రిబ్యునల్‌కు నివేదించాలని అంచనాల సంఘం సిఫారసు

హైదరాబాద్, మార్చి 5— పోచంపాడు ప్రాజెక్టు స్థలంవద్ద గోదావరి నదీజలాల కేటాయింపు సమస్యను గోదావరి ట్రిబ్యునల్‌కు నివేదించాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ అంచనాల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది.

ఈ అంచనాల సంఘం శాసనసభకు తన 12వ నివేదికను నిన్న సమర్పించింది.

పోచంపాడు వద్ద లభ్యమయ్యే గోదావరి జలాలకు సంబంధించిన వివాదం ట్రిబ్యునల్ ముందు అసలు అంశం కానేకాదని పేర్కొనబడింది.

గోదావరి జలాలను కృష్ణానదిలోకి మరలించిన వివాదంగా చూపించబడింది.

ట్రిబ్యునల్ ముందు ప్రభుత్వం వివాదాన్ని దాఖలు చేయడంలో పోచంపాడు ప్రాజెక్టు వద్ద జలాల కేటాయింపుకు మాత్రమే పరిమితం చేయాలని, ఈ అంశంపై మాత్రమే వాదించాలని కమిటీ తన నివేదికలో పేర్కొన్నది.

పోచంపాడు ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకు ఇచ్చే అప్పు కేవలం పోచంపాడు ప్రాజెక్టుకు మాత్రమే వెచ్చించగలమన్న హామీని ప్రపంచ బ్యాంకుకి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సమస్యపై రాష్ట్రం విజ్ఞప్తి చేయాలని కూడా కమిటీ సూచించింది.

ప్రాజక్టు నిర్మాణానికి జాప్యంలో రాష్ట్రానిదే బాధ్యత

మధ్య తరహా ప్రాజెక్టు అయిన ఈ పోచంపాడు నిర్మాణానికి ఆమోదం పొందడంలో జాప్యానికి రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత అని, దీనిని అన్ని హంగులు గల ప్రాజెక్టుగా రూపొందించడానికి కేంద్రాన్ని వత్తిడిచేయకపోవడంలో కూడా బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని కూడా కమిటీ విమర్శించింది.

ప్రాజెక్టు సమస్యపై ఆంధ్రప్రదేశ్ పైఖరిని మహారాష్ట్ర ప్రభుత్వం జయక్కాడి ప్రాజెక్టు పట్ల చూపించిన పైఖరితో పోల్చింది. మహారాష్ట్ర తన వ్యవహారాన్నిమన ప్రభుత్వం అభ్యంతరాలు, విరసనలు ఎన్ని చెప్పినా స్వల్పకాలంలోనే చేర్చివేసిందని కూడా అంచనాల సంఘం వివరించింది.

ఈ పథకానికి మంజూరు సంపాదించడంలో ఏవో డి.వో. ఉత్తరాలు వ్రాయడం మినహా పటిష్టమైన శక్తివంతమైన చర్యలేమి గైకొనలేదు" అని కూడా విమర్శించింది.

1951వ సంవత్సరం ఒప్పందంపై రాష్ట్ర ప్రభుత్వం వత్తిడితెస్తున్నదని కమిటీ నిర్ణయించడానికి కావలసిన వివరాలను రాష్ట్ర ప్రభుత్వం అందజేయలేదని కూడా కమిటీ విమర్శించింది.

117 కోట్ల 35 లక

లోకసభలో బలాబలాల తొలిపరీక్షలో ఓటింగ్ సరళి

న్యూఢిల్లీ, మార్చి 5— పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం చేసిన రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి వచ్చిన సవరణల సందర్భంలో పెక్కుసార్లు జరిగిన ఓటింగులో నిన్న పెద్దపెకారిటిని సంపాదించడంద్వారా ఇందిరా గాంధి ప్రభుత్వం బలాబలాల తొలి పరీక్షలో ఘన విజయాన్ని పొందింది.

శ్రీ కె. హనుమంతయ్య (అధికార కాంగ్రెసు) ప్రతిపాదించిన ధన్యవాదాల తీర్మానానికి అనుకూలంగా 170 వోట్లు రాగా వ్యతిరేకంగా 60 వోట్లు మాత్రమే వచ్చాయి. అంటే ప్రభుత్వానికి 110 వోట్ల మెజారిటీ లభించిందన్నమాట.

సభలోని అధిక సంఖ్యాకమైన వర్గం నుంచి సుదీర్ఘమైన హర్షధ్వానాలమధ్య తీర్మానం నెగ్గినట్టు స్పీకర్ ప్రకటించారు.

అంతకుముందు ఆరువందలకు పైగా సవరణలను సభవారు పరిశ్కరించారు. వాటిలో కొన్నింటిని ఉపసంహరించుకొనగా మరికొన్నింటిని నోటి మాట ఓటింగులో పక్కకు తిరస్కరించింది.

తొమ్మిది సవరణలపై మాత్రమే ఓటింగ్ జరగగా వీగిపోయాయి.

శ్రీ వాజపాయ్ ప్రభుత్వోద్యోగులకు తాత్కాలిక సహాయాన్ని మంజూరు చేయాలని కోరుతూ ప్రతిపాదించిన తీర్మానంపై దాదాపు గంటసేపు ఓటింగ్ జరిగింది. ఈ ఓటింగులో పాల్గొన్నారు. ఈ సవరణకు అనుకూలంగా 127 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 173 వోట్లు వచ్చాయి.

శ్రీ శివచంద్ర ఝా దేశంలో గుత్తాధిపత్య సంస్థలుగా ప్రఖ్యాతి పొందిన 75 కంపెనీలను జాతీయం చేయాలని కోరుతూ ప్రతిపాదించిన సవరణపై జరిగిన వోటింగులో స్వతంత్ర, జనసంఘం సభ్యులు పాల్గొనలేదు. ఈ సవరణ 168-49 వోట్ల తేడాతో వీగిపోయింది. కమ్యూనిస్టు సభ్యులు "సిండికేట్‌కు సిగ్గు సిగ్గు"; "జనసంఘానికి సిగ్గు సిగ్గు" అని కేకలు పెట్టారు.

తర్వాత శ్రీ ఇంద్రజిత్ గుప్తా సవరణ చర్చకు వచ్చింది. రాజ్యాంగంలో అస్తి హక్కులకు సంబంధించిన భాగాన్ని తొలగించాలని ఈ సవరణ సభవారిని కోరింది. ఈ సవరణ 209-63 ఓట్ల తేడాతో వీగిపోయింది. ప్రతిపక్ష కాంగ్రెసు సభ్యులు వోటింగులో పాల్గొనలేదు.

ఆచార్య రంగా ప్రతిపాదించిన సవరణ 73-207 ఓట్ల తేడాతో, శ్రీ ముమరిదాస్ ప్రవేశపెట్టిన సవరణ 114-172 వోట్ల తేడాతో డాక్టర్ రామమనోహర్ లోహియా ప్రతిపాదించిన సవరణ 86-183 వోట్ల తేడాతో, శ్రీ ప్రకాశ్ వీర్‌శాస్త్రి ప్రవేశపెట్టిన సవరణ 83-163 వోట్ల తేడాతో, శ్రీ కె. అంబాయన్ ప్రతిపాదించిన సవరణ 20-178 వోట్ల తేడాతో, ప్రొఫెసర్ సమర్‌గుహా ప్రతిపాదించిన సవరణ 80-166 వోట్ల తేడాతో వీగిపోయాయి.

శ్రీ అంబాయన్ సవరణ భాషా సమస్యను సంబంధించినది.

డాక్టర్ రామ్ సుభగ్ సింగ్ వ్యాఖ్య

రాష్ట్రపతి ప్రసంగంపై జరిగిన వోటింగ్ సరళి అధికార పక్షం అంత బలంగా లేదని సూచిస్తున్నట్టు లోకసభలో కాంగ్రెసు ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ వ్యాఖ్యానించారు.

డాక్టర్ సింగ్ విలేకరులతో మాట్లాడుతూ, తన సభ్యులను సమీకరించడానికి అధికార పక్షం సకల ప్రయత్నాలుచేసినప్పటికీ, ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చిన వోట్లు 170, ఆలోపుగా మాత్రమే వున్నాయని చెప్పారు.

ప్రతిపక్షం సభ్యుల సవరణలకు అనుకూలంగా లభించిన వోట్లు పార్టీల నిజమైన బలాన్ని ప్రతిఫలించడంలేదని, తమ సభ్యులను సమీకరించడానికి ప్రతి సడలు తగిన చర్యలను గైకొనలేదని డాక్టర్ సింగ్ పేర్కొన్నారు.

తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్ కార్యవర్గం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 5 — రాష్ట్ర అసెంబ్లీ కౌన్సిల్‌లో తెలంగాణా యునైటెడ్ ఫ్రంటు కార్యనిర్వాహకుల పేర్లను నిన్న ప్రకటించారు.

శ్రీ వి. బి. రాజు (చెయిర్మన్) శ్రీ కె. ఎస్. నారాయణ (వైస్ చెయిర్మన్), శ్రీ జ. రాజారామ్ (కార్యదర్శి), శ్రీ సి. జగన్నాథరావు (సంయుక్త కార్యదర్శి), శ్రీయుతులు కొండా లక్ష్మణ్ బాపూజీ, ఎమ్. ఎమ్. హషీం, బాగారెడ్డి, మానిక్‌రావు, లక్ష్మీకాంతరావు, రాజమల్లు, సంతోష్ శుక్లపక్షి వారు వర్గ సభ్యులు.

అసెంబ్లీలో శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నాయకుడు, శ్రీ అచ్యుతరెడ్డి ఉప నాయకుడు. శ్రీ టి. పురుషోత్తమరావు చీఫ్‌విప్.

కౌన్సిల్‌లో శ్రీ కె. రామచంద్రారెడ్డి నాయకుడు, శ్రీ కాసూరావు ఉప నాయకుడు శ్రీ జరేని లింగయ్య విప్.

బదరీ, కాశ్మీరు, నేపాలు, కేదారనాథ్, గంగోత్రి, యమునోత్రి సహా సంపూర్ణ ఉత్తరదేశ యాత్రలకు

శ్రీ సాయిబాబా యాత్రా స్పెషల్

పాలకొల్లు

65 రోజులు — 45 క్షేత్రములు

7-5-1970 తేదీ భీమవరం నుండి పూర్తి ట్రయిను బయలుదేరును. ఫస్టు క్లాసు, స్లీపింగ్ కోచ్, డైనింగ్ కార్ సౌకర్యములు కలిగియున్నది. అపూర్వానుభవముతో 34 వ్యాయములు ఉత్తర, దక్షిణ యాత్రలు నడిపి విశేష ఖ్యాతి నార్జించిన మా బండికి టి 13 రు. 50 లు. ఎడ్వాన్సు పంపి టికెట్లు బుక్ చేసుకొనగోరెదము.

వివరములకు: ఈరంకి నారాయణమూర్తి, ఆర్గనైజరు, లజపతిరాయపేట, పాలకొల్లు.పిన్ గోదావరి జిల్లా.

బాపట్ల మునిసిపాలిటీ

ప్రకటన

ఇందుమూలమున యావన్మంది ప్రజలకు తెలియపర్చునది ఏమన 1965 సం॥ ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టముయొక్క సెక్షను 81 b మరియు సెక్షన్లు 114 నుండి 119 ననుసరించి బాపట్ల మునిసిపల్ కౌన్సిలువారు యిదివరలో 1968 సం॥ ఫిబ్రవరి నెలలో ప్రకటింపబడిన ప్రకటన పత్రములోని షెడ్యూలులో తెలిసిన ప్రకటనలతో పాటు దిగువ షెడ్యూలులో తెలిసిన ప్రకటనలైన కూడా వాటికి ఎదురుగా తెలిసిన సంవత్సరమువారీ పన్నును ది. 1-4-70 తేదీ నుండి విధించుటకు ది. 26-2-70 తేదీ గల నెం. 297 తీర్మానములో తీర్మానించియున్నారు. కనుక ఈ పన్ను విధింపునకు ఎవరి అక్షేపణలు ఉన్నవో ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ లగాయితు 30 దినముల లోపల బాపట్ల మునిసిపల్ సెక్రటరీగారికి దాఖలు చేసుకొనవచ్చును. గడువు దాటిన తర్వాత వచ్చు అక్షేపణలు పరిశీలింపబడవు.

షెడ్యూలు

అడ్వాల్‌రెమ్ పన్ను:

1965 సం॥ ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని సెక్షను 114 నుండి 119 వరకు గల సెక్షన్లు ననుసరించి బాపట్ల మునిసిపాలిటీ ప్రాంతములో సినిమా థియేటర్లలో ప్రకటింపబడు దిగువ ప్రకటనలపై దిగువ తెలిసిన విధముగా ది 1-4-1970 తేదీ నుండి సంవత్సరమువారీ పన్ను విధింపబడును.

క్రమ నెం.	వివరము	సంవత్సరమునకు పన్ను
1.	స్లైడు. (తెలుపు లేక రంగులు కలవి) ఒక్కొక్కటి	రు. 27/-
2.	ప్రకటన చిత్రపటము (ఎరివరు చిత్రపటంతో సహా)	
	150 మీటర్ల నిడివి వరకు	రు. 75/-
	150 మీటర్ల నుండి 300 మీటర్ల నిడివివరకు	రు. 150/-
	300 మీటర్ల నిడివికిమించి. ప్రతి 150 మీటర్ల నిడివికి లేక అందలి భాగమునకు	రు. 125/-

(సం) యస్. వి. సుబ్బారావు,
సెక్రటరీ.

కపుతరం గ్రామ పంచాయతీ

నోటీసు

కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా కపుతరం గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరు గారిచే యీ దిగువ లైటింగు సామాను వగైరాలకు టెండర్లు కోరబడుచున్నవి. సామానులు ఏ కంపెనీకి చెందినవి వివరములతో టెండర్లు ది. 17-3-70 తేదీ సాయంత్రం 4 గంటలకు చేరవలయును.

1.	ట్యూబులు—40 వాట్సు—4' పొడవు	40
2.	బల్బులు—40 వాట్సు—క్లియర్	800
3.	స్టార్టర్సు	36
4.	చోక్సు	36
5.	హోల్డర్సు	24
6.	చెత్తబండి తోలుటకు	

పి. నరసింహ్యయ్య,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

ది. 4-3-1970

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నెం. 1/70 (సేల్సు) పాటదారుల నియామకము కొరకు

స్క్రాప్ మరియు వేస్టు పేపరు, తీసివేయబడిన రోలింగ్ స్టాకులతో పాటు సర్వీసులో లేని స్టోర్సు, కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు అదేశాల క్రింద, మరియు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ ఆదేశాల ననుసరించి దక్షిణ మధ్య రైల్వేలో స్టేషను వద్ద లాస్ట్ ప్రాపర్టీ మరియు అన్‌క్లెయిమ్ గుడ్స్ 1-3-1970 నుంచి రెండు సంవత్సరముల కాలము బహిరంగ వేలము ద్వారా అమ్మకములు నిర్వహించుటకు పాటదారుల నియామకమునకు నిర్ణీత పారములో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు పారములకు (మార్చుకొనుటకు వీలులేనివి) రు. 10/- (తిరిగి యివ్వబడనివి) నగదుగా గాని పనిఆర్డరు ద్వారాగాని చెల్లించి కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు, సౌత్ సెంట్రల్ రైల్వే, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు బిల్డింగ్స్ (పోర్టు ఫ్లోర్ 'ఎ' బ్లాకు సికింద్రాబాద్-25 వారి ఆఫీసు నుండి పొందవచ్చును. టెండర్లు 30-3-1970 తేదీ గం. 15-00 ల వరకు తీసుకోబడి తిరిగి అదేరోజు గం. 15-30 లకు తెరువబడును. ఎర్నెస్టుమనీ రు. 5,000/-

జనరల్ మేనేజరు,
సికింద్రాబాద్-25.

pub 444/69.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

1-5-1970 నుంచి 31-10-1971 వరకు పున్న కాలంలో సెక్షన్ కంట్రాక్టు కొరకు పర్సంటేజి పద్ధతిపై సీలువేసినటెండర్లు 17-3-70 తేదీగం.15-00ల వరకు దిగువ సంతకముదారునిచే కోరబడుచున్నవి.

వివరములు:

1. రు. 50,000/-లు, అంత తక్కువ విలువగల కొత్త పనులు
2. మెటీరియల్స్ సప్లయి చేయుట

పని నెం	డోనర్ జూరిస్డిక్షన్	చేయవలసిన డిపాజిట్లు: సమూల ఓవర్ రు.	సెక్యూరిటీ డిపాజిట్ రు.	ఎర్నెస్టు మనీ రు.	డిపాజిట్ చేయవలసిన మొత్తం ధనం
1.	పనులు మరియు మెటీరియల్స్ సప్లయి చేయుట బ్రాడ్‌గేజ్ (సెక్షన్ కంట్రాక్టు) సికింద్రాబాద్ నుంచి హాస్పేట్ సెక్షన్ (సికింద్రాబాద్ కలుపుకొని మరియు హాస్పేట్ సెక్షన్ కలుపుకొని)	1,50,000/-	750/-	3000/-	3,750/-

ఇతర వివరములు మరియు టెండరు ఫారములు రు. 2/- (రెండు రూపాయలు మాత్రం) నగదుగా ప్రతి సెటుకు చెల్లించి దిగువ సంతకముదారు నుండి పొందవచ్చును. కాని ఒకటికి రు. 4/-లు నగదుగా చెల్లించిన టెండరు ఫారములు పోస్టుద్వారా పంపబడును. (రు. 2/- టెండరుఫారమునకు మరియు రు 2/- పోస్టల్ ఛార్జీలు గాను)

టెండరు ఫారములు పోస్టుద్వారా 10-3-70 తేదీ గం. 13-00ల వరకు పంపబడును. ఆ తర్వాత 16-3-1970 తేదీ గం. 13-00ల వరకు వ్యక్తిగతముగా స్వీకరించబడును.

డివిజనల్ ఇంజనీర్,
(కన్‌స్ట్రక్షన్), సికింద్రాబాద్.

pub 447/69

మొట్టమొదటిసారిగా మా మచిలీపట్టణము (బందరు) లో
నేడే సా॥ 7 గం॥కు బ్రహ్మాండమైన ప్రారంభం!

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

(ఆసియాలోకెల్లా ప్రఖ్యాతివహించిన సర్కస్)

మచిలీపట్టణము

ఆర్. టి. సి. బస్ స్టాండు వద్ద

రోజుకొండు ప్రతిరోజు 2 ఆటలు, సా॥6-30 రా॥9-45
ప్రతి శని, ఆదివారములు మధ్యాహ్నం మ్యాటినీ 3 గం॥కు

1) మచిలీపట్టణ వాస్తవ్యుడు ప్రొఫెసర్ కేశవరావుగారు సర్కస్ పరేలో ఒకేసారి 22 సింహములు, పులులచేత విచిత్రమైన పనులు చేయించుట అద్భుతము.
2) పాపట్లు గులాం మహమ్మద్ 50 అ॥ ఎత్తుపై అర్ధ అంగుళము ఇనుప తీగపై తల్లక్రిందులుగా ఉయ్యాల ఊగుట అతిప్రమాదకరము.
3) మలేసియా నుండి ప్లాస్టిక్ బొమ్మపలె చేయు క్రమ్మునము అత్యాశ్చర్యకరము.
4) 16 సం॥ బారిక జీ పైకాలును దూకించుట మొట్టమొదటిసారిగా మా సర్కస్ పరివయము చేయుచున్నది.
5) ఏనుగు సైకిలు తొక్కుట అతి అద్భుతము.

ఇంకా 250 మంది అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన కళాకారులు, సుశిక్షితమైన సింహములు, పులులు, ఏనుగులు, గుర్రములు, ఒంటెలు, ఆఫ్రికా జీబ్రాలు, మరియు ఎలుగుబంట్లు మొ॥ మృగములు గుర్రాలు కలిగించే అనేక సాహసోపేతమైన ప్రదర్శనములతో మిమ్మలను ఆనందింపజేయును.

రేట్లు: ప్రవేశము పెద్దలకు: స్పెషల్ క్లాసు 4-00, 1 వ తరగతి 3-00, 2 వ తరగతి 2-00, గ్యాలరీ 1-00
3 సం॥నుండి 10 సం॥పిల్లలకు: స్పెషల్ క్లాసు 2-00, 1 వ తరగతి 1-50, 2 వ తరగతి 1-00, గ్యాలరీ 0-60

SUVARNA

వర్గీకృత ప్రకటనలు

టెండరు నోటీసు

జిల్లా గ్రంథాలయ సంస్థ, గుంటూరు.
1969 — 70

జిల్లా గ్రంథాలయ సంస్థ, గుంటూరు జిల్లాలో ఉన్న శాఖా గ్రంథాలయములకు సుమారు 20 000/- (ఇరవైవేలు) ఖరీదు చేయు పేకు పర్నీచరుకు సీలువేయబడిన టెండర్లు కార్యదర్శి, జిల్లా గ్రంథాలయసంస్థ లేక వారిచేత అమోదము పొందినవారిచే గాని 16-3-1970 సాయంకాలము గం. 4-30 నిమిషములవరకు తీసుకొనబడును.

కట్టవలసిన ధరావత్తు రు. 500/- జిల్లాలోని ఏ స్టేటు బ్యాంకిలోగాని లేక సబ్ ట్రెజరీలోగాని ఈ దిగువ హెడ్డునకు కట్టి చలాను జతపరచవలెను.

"Zilla Grandhalaya Samstha Funds Gunturu."

దరఖాస్తు పారములు, షెడ్యూలు కార్యాలయము పనిచేయు కాలములో రు 5/- చెల్లించి కొనవచ్చును: పోస్టుద్వారా పంపబడవు.

యస్. వి. రామిరెడ్డి, కార్యదర్శి,
జిల్లా గ్రంథాలయ సంస్థ, గుంటూరు-2.

ప్రకటన

బాపట్ల మునిసిపాలిటీ

బాపట్ల మునిసిపాలిటీకి చెందిన మార్కెట్లు, జంతు వధ శాలలు వగైరాలలో 1970-71 సంవత్సరములో ఫీజు వసూలు చేసుకొను హక్కును డిపార్టుమెంటుతాలూకు జంకులలో 1970-71 వ సంవత్సరములో వ్యాపారము చేసుకొను హక్కును మరియు జనుస్టాండు ప్రక్కనున్న 12 షాపు బిల్డింగులు మూడు సంవత్సరములు—అనగా 1-4-70 నుంచి 31-3-73 వరకు వ్యాపారము చేసుకొనుటకు హక్కునకు, అర్హతకు యిచ్చుటకు బాపట్ల మునిసిపల్ ఆఫీసునందు ది. 17-3-70 తేదీ సాయంకాలము 4-00 గంటల లగాయితున్నూ మరియు అవసరమైనచో దరిమిలా తేదీల యందును మునిసిపల్ సెక్రటరీగారిచేగాని లేక వారి అధికారము పొందినవారిచేగాని బహిరంగ వేలము వేయబడునని యిందు మూలముగా తెలియపర్చడమైనది. వేలము, పాటల షరతులు మునిసిపల్ ఆఫీసు పనిచేయు కాలమందు స్వయముగాగాని లేక వ్రాసిగాని తెలుసుకొనవచ్చును.

(సం) ఎస్. పి. సుబ్బారావు,
సెక్రటరీ.

టెండరు నోటీసు

పుయ్యూరు గ్రామ పంచాయతీ

Roc No. 281/69 A2

కృష్ణాజిల్లా పుయ్యూరు గ్రామ పంచాయతీ ట్రాక్టరుకు అవసరమైన నాలు చక్రములు కలిగిన టైరులను సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు ది 13-3-70 వ తేదీ సాయంత్రం గం 4-00 ల వరకు ఈ దిగువ సంతకం చేసినవారిచే తీసుకొనబడి అదే రోజు నాయంత్రం గం.4-30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు పెట్టువారు రు. 200/-లు డిపాజిట్టు చెల్లించి టెండరు పెట్టవలెను. టైరులు స్పెసిఫికేషనులు పూర్తిగా టెండరులో ఉదహరించవలెను. టెండరు కండిషనులు తదితర విషయములు ఆఫీసు పని చేయు వేళలందు తెలుసుకొనగలరు.

(సం) గుమ్మడి అమ్మేశ్వరరావు,
బి.ఎ.,ఎల్.యస్.జి.డి.,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

ది 27-2-70.

టెండరు నోటీసు

బాపట్ల మునిసిపాలిటీ

బాపట్ల మునిసిపాలిటీలో ట్రాక్టరుచే లాగబడు రెండు ట్రయిలర్లు చెడిపోయియున్నందున వాటిని రిపేరుచేయు నిమిత్తము సీలు చేసిన టెండర్లు కోరబడుచున్నవి. సవరు టెండర్లు బాపట్ల మునిసిపల్ ఆఫీసునందు ది 11-3-70 తేదీ సాయంకాలము గం. 4.00ల వరకు దిగువ సంతకముచేసిన వారిచేగాని వారి అధికారము పొందినవారిచే గాని స్వీకరింపబడి హాజరుగా యున్న టెండరుదారుల సమక్షమున తెరువబడును. ప్రతి టెండరుదారు ఆఫీసు ఆవరణలో యున్న ఈ ట్రయిలర్లను స్వయముగాచూచుకొని తర్వాతనే టెండరు దాఖలు చేయవలయును. ప్రతి టెండరుదారుడు రు. 100/-లు ధరావతు చెల్లింపవలయును. ధరావతు చెల్లించని టెండరు అంగీకరింపబడదు. రిపేరు చేయవలసిన ట్రయిలరు వివరములు మునిసిపల్ ఆఫీసుకు వ్రాసిగాని ఆఫీసు పనిచేయు కాలమందు స్వయముగా వచ్చిగాని తెలుసుకొనవచ్చును. కార్యనిర్వాహక కమిటీవారికి ఏ టెండరునయినా అంగీకరించుటకుగాని, కారణం తెలుపకయే నిరాకరించుటకు గాని అధికారము కలదు.

(సం) ఎస్.వి. సుబ్బారావు,
సెక్రటరీ.

చిట్ టెండరు నోటీసు నెం. 521 M

దిగువ తెలియపర్చబడిన పనులు చేయుటకు రిజిస్టర్డు కంట్రాక్టర్లు మరియు ప్రసిద్ధిచెందిన సంస్థల నుండి లంప్‌సమ్ ఫారం కంట్రాక్టులో విడివిడిగా సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. హెచ్. ఎల్.సి. సర్కిల్, అనంతపురంవారిచే 24-3-70 తేదీ మధ్యాహ్నం గం. 3-00 ల వరకు కోరబడుచున్నవి.

క్ర.నెం.	పనియొక్క వివరము	ఎర్నెస్టుమనీ డిపాజిట్ రు.	టెండరు షెడ్యూళ్ల అరీదు రు. పై.	టెండరు షెడ్యూల్సు తీసుకొనుటకు ఆఖరు తేదీ	షెడ్యూల్సు సప్లయి చేయు తేది	పూర్తి చేయవలసిన
1.	మైలు 77/4 నుంచి 80/2 వరకు (కి.మీ. 124, 724 నుంచి 129, 150 వరకు) రీచీలో తుంగభద్ర హై లెవెల్ మెయిన్ కెనాల్ వెడల్పు మరియు లైనింగ్ చేయుట	38,000/-	51-50	12-3-70	17-3-70	7/71
2.	మైలు 97/4+220 నుంచి 99/5+472 వరకు (కి.మీ. 156.978 నుంచి 160.475 వరకు) రీచీలో తుంగభద్ర హైలెవెల్ మెయిన్ కెనాల్ వెడల్పు మరియు లైనింగ్ చేయుట	34,200/-	51-50	12-3-70	17-3-70	7/71
3.	మైలు 99/5+472 నుంచి 102/4+142 వరకు (కి.మీ. 160.475 నుంచి 165,000 వరకు) రీచీలో తుంగభద్ర హైలెవెల్ మెయిన్ కెనాల్ వెడల్పు మరియు లైనింగ్ చేయుట	30,700/-	51-50	12-3-70	17-3-70	7/71
4.	మైలు102/4+142నుంచిమైలు104/7+00వరకు(కి.మీ. 165,000నుంచి 168.780 వరకు) రీచీలో తుంగభద్ర హైలెవెల్ మెయిన్ కెనాల్ వెడల్పు మరియు లైనింగ్ చేయుట	33,900/-	51-50	12-3-70	17-3-70	7/71
5.	మైలు 113/7+330 నుంచి మైలు 115/5+143 వరకు (కి.మీ.183,365నుంచి 186.124వరకు) రీచీలో తుంగభద్ర హైలెవెల్ మెయిన్ కెనాల్ వెడల్పు మరియు లైనింగ్ చేయుట	33,300/-	51-50	12-3-70	17-3-70	7/71
6.	కి.మీ.14.783 నుంచి కి.మీ.17.836వరకు (మైలు8-1-550 నుంచి 11-0-440వరకు) గుంతకల్లు బ్రాంచి కెనాల్ ఎక్సావేటింగ్ మరియు లైనింగ్ చేయుట - మిగిలినపని	18,700/-	80-80	12-3-70	17-3-70	11/70

2) టెండర్లు 24-3-70 తేదీ మధ్యాహ్నం గం. 3-15 లకు హాజరైన టెండరుదార్ల లేదా వారిచే నియమింపబడిన ఏజెంట్ల సమక్షమున తెరువబడును.
3) టెండర్లబిడు "P W. iii other Remittances"కు 1 నుంచి 5 అయిటములకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి హెచ్. యల్. సి. డివిజన్. కనెకల్‌వారి పేరును, అయిటం నెం. 6కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి., హెచ్. ఎల్.సి. (లోకలైజేషన్) డివిజన్, అనంతపురం వారిపేరును చెల్లించి నిర్ణీత పారములో వున్న టెండర్లు పైన తెలియపర్చబడిన కాలములో సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి., టి. బి. పి. హెచ్. యల్. సి, సర్కిల్, అనంతపురంవారి ఆఫీసునుండి పొందవచ్చును.
4) "రెవిన్యూ డిపాజిట్స్"కు పై తెలియపర్చబడిన మొత్తము ఎర్నెస్టుమనీ డిపాజిట్ జమచేసి క్రెడిటు చలాను టెండరుతో జతపరచి పంపవలయును. టెండరుదార్లు అయిటములు 1 నుంచి 5 వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి, హెచ్. యల్.సి. డివిజన్ కనెకల్ వారిపేరును, అయిటము నెం. 6కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి., హెచ్. ఎల్. సి. (లోకలైజేషన్) డివిజన్ వారిపేరున డిమాండ్ డ్రాఫ్టును తీసుకొని జతపరచి పంపవలయును.
5) టెండరుదార్లు ఇన్‌కంటాక్స్ పెనాలిటీ సర్టిఫికేటు టెండరుకు జతపరచాలి. అట్లు జతపరచని టెండర్లు నిరాకరింపబడును.
6) ఏ కారణము చూపకయే టెండరులో ఏ భాగమైన లేదా పూర్తిగా నిరాకరించు అధికారము సూపరింటెండింగ్ ఇంజనీరువారికి కలదు.

(సం) టి. సబీ సాహెబ్
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి డబ్ల్యుడి
హెచ్. యల్ సి. సర్కిల్.
అనంతపురం.

మీకు ఏ కారణము వల్ల తలనొప్పి వచ్చినా అది ఒకే ఒక సారిడన్‌తో మటుమాయమై పోతుంది!

ఒకే ఒక సారిడన్ నొప్పిని త్వరగా పోగొట్టుతుంది. ఇంతేగాక, అందులో వున్న ప్రత్యేక పదార్థముల వలన, సారిడన్ తల నొప్పి, ఒంటి నొప్పి లేక పళ్ల పోటులతో పాటు కలిగే భారమును కూడ పోగొట్టును మరియు మీకు హాయి నహోత్సాహమును కలిగించును. అదే సారిడన్ ప్రత్యేకత!

సారిడన్ తలనొప్పి

HTA-VT. 8428 'రాస్' తయారీ — ఫార్మాస్యూటికల్స్: బాంబే లిమిటెడ్

"చెంచు రామానాయుడు రాజీనామా చేయవలసిన అవసరం లేదు"

హైకోర్టు వ్యాఖ్యలపై అసెంబ్లీలో చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి ప్రకటన

బ్రహ్మానందరెడ్డికి, లచ్చన్నకుమధ్య వాగ్వివాదం: సభా కార్యక్రమాలకు అంతరాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 4—

హైకోర్టు వ్యాఖ్యలపట్లా మున్సిపల్ పరిపాలనా శాఖ మంత్రి శ్రీ చెంచు రామానాయుడు రాజీనామా చేయాలన్న ప్రతిపక్షాల సూచనను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి రాత్రి త్రోసిపుచ్చారు.

ఈ అంశంపై జరిగిన చర్చ సందర్భంగా స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డికి, శ్రీ కొండా లక్ష్మణ్‌కు మధ్య, ముఖ్యమంత్రికి, శ్రీ లచ్చన్నకుమధ్య వాగ్వివాదం చెలరేగడంతో అరగంటసేపు సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగింది.

హైకోర్టు తీర్పుపై 70 వ నిబంధనకింద నేటి సాయంత్రం అసెంబ్లీలో మూడు గంటలపాటు జరిగిన చర్చపై సమాధానం చెబుతూ ఆ కేసులో శ్రీచెంచు రామానాయుడు దురుద్దేశపూర్వకంగా చేసినదేమీలేదు కనుక ఆయన రాజీనామా చేయవలసిన అవసరం లేదని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు.

తీర్మానంపై శ్రీ రాజేశ్వరరావు ప్రారంభించిన చర్చ మధ్యలో తీవ్రవాగ్వివాదాలకు, గందరగోళానికీ దారితీసింది.

పీపుల్స్‌డెమొక్రాటిక్ ఫ్రంట్ సభ్యులుతప్ప మిగిలిన ప్రతిపక్షాల సభ్యులలో చర్చలో పాల్గొన్న వారందరు శ్రీ చెంచు రామానాయుడు రాజీనామా చేయాలని కోరారు. అయితే మంత్రి రాజీనామా చేయవలసిన అవసరం ఏ మాత్రం లేదని ప్రభుత్వ పార్టీ సభ్యులు మంత్రిని పూర్తిగా బలపరచారు.

అయితే జనసంఘ్ సభ్యుడు శ్రీ ఎ. మాధవరావు మాత్రం ఒక్క మంత్రిని రాజీనామా చేయమని కోరడంలో అర్థం లేదని, మొత్తం మంత్రివర్గమే రాజీనామా చేయాలని అన్నారు.

మంత్రిపట్ల హైకోర్టు చేసిన పెక్కు వ్యాఖ్యలను పరిశీలించి ఈ విషయం మీద దర్యాప్తుకు కమిటీని వేయాలని శ్రీ లచ్చన్న సూచించారు.

శ్రీ చెంచురామానాయుడు సమాధానం

తన చర్య పూర్తిగా జాలిలో గైకొనబడిందేనని, అందులో ఎట్టి దురుద్దేశంలేదని శ్రీ చెంచు రామానాయుడు పేర్కొన్నారు.

ఆప్పటి న్యాయశాఖ మంత్రి, ఆ హోదాలో ఆర్థిక మంత్రితోపాటు ఆ విషయం పరిశీలించిన వ్యక్తి శ్రీ పి. వి. నరసింహారావు తాను కూడా ఆ విషయాన్ని దయార్ద్ర దృష్టితోనే చూశానని అన్నారు.

మొత్తం విషయాన్ని, దాని వెనుకవున్న మొత్తం పరిస్థితులను దృష్టిలో పుంచుకొని చూడాలని ముఖ్యమంత్రి సభ్యులను కోరారు. అయితే అటవీ శాఖమంత్రి పైఖరి గురించి అడ్వకేట్ జనరల్ హైకోర్టుకు ఎందుకు వివరించలేదని శ్రీ వి. బి. రాజు అడిగిన ప్రశ్నను ముఖ్యమంత్రి ప్రస్తావించలేదు.

చర్చను శ్రీ రాజేశ్వరరావు ప్రారంభిస్తూ హైకోర్టు తీర్పులోని కొన్ని వ్యాఖ్యలను చదివి వినిపించి ఈ వ్యాఖ్యల దృష్ట్యా ముఖ్యమంత్రి రాజీనామా చేయవలసి వుంటుందని సూచించారు.

పార్లమెంటరీ సంప్రదాయాలను పాటించవలసిన అవసరం గురించి తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్ సభ్యుడు శ్రీ పి. నరసింగరావు ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యుడు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు పేర్కొన్నారు.

ఈ తీర్మానం ప్రతిపాదించడానికిముందే మంత్రి రాజీనామా చేయవలసిందని శ్రీ లచ్చన్న అన్నారు.

అసలు దీనికంటా మొదలు ఇలా జరిగింది. శ్రీ లచ్చన్న తీర్మానం ప్రవేశపెట్టబోతుండగా స్పీకర్ ఏకోపన్యాసకం తిరగవేస్తూ వున్నారు. ఇది చూచి శ్రీ లచ్చన్న స్పీకర్ పుస్తకం చదవడం పూర్తికాగానే తాను ఉపన్యాసం కొనసాగిస్తానని అన్నారు.

కార్యదర్శి దాఖత గురించి అతని మాటను ఆమోదించని మంత్రికి సంబంధించిన కార్యక్రమ నిబంధనలను పరిశీలిస్తున్నట్టు స్పీకర్ విశదపరచారు.

శ్రీ కొండా లక్ష్మణ్ నిరసన

ఏకపక్షంగా ఒకఅంశంపై చర్చ జరుగుతుండగా ఏ విషయం అయినా స్పీకర్ చెప్పబోవడం అనుచితమని పేర్కొంటూ శ్రీ కొండా లక్ష్మణ్ నిరసన తెలిపారు. అంశంపై తన అభిప్రాయాలను చెల్లడించడంలేదని స్పీకర్ గుర్తుచేశారు.

స్పీకర్ సభా కార్యక్రమానికి సంబంధించిన నిబంధనలను చూడవచ్చును కాని, ప్రభుత్వనిబంధనలను సభలో ఎరిపించవాదని శ్రీ లక్ష్మణ్ అన్నారు.

సభ్యుడు సదర్భాలని హక్కులనే ప్రశ్నిస్తున్నారని స్పీకర్ హెచ్చరించారు.

శ్రీ కొండా లక్ష్మణ్ ఇంకా తీవ్రమైన గొంతుతో "మీరు ఆ దాఖతలను కార్యదర్శికి అందజేయాలని చూస్తున్నారు"అని అన్నారు.

ఈ వ్యాఖ్యలపట్ల స్పీకర్ ఉద్రిక్తులౌతూ కార్యక్రమాలను గురించి తెలుసుకోవడంలో తన హక్కును ఏ సభ్యుడు అయినా ప్రశ్నించడం "అలి" అవుతుందని అన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాల నిబంధనలను స్పీకర్ పరిశీలించదలుచుకోవడం సరికాదని శ్రీ లక్ష్మణ్ ఇంకా వాదిస్తూవుండగా ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి చర్చ ఈ త్రోవపట్టడం దురదృష్టకరమని అన్నారు.

సభాకార్యక్రమాలను సక్రమంగా నిర్వహించడం సభాధ్యక్షుని బాధ్యత అని స్పీకర్ అన్నారు. స్పీకర్ నామమాత్రపు వ్యక్తికాదు అని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి జోక్యం

ఈ దశలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జోక్యం చేసుకొంటూ ఇలా అన్నారు:

"తన అభిప్రాయాలను వ్యక్తపరచడానికి ప్రతి సభ్యునికి హక్కువుంటుంది. అయితే స్పీకర్ కార్యక్రమ నిబంధనలు తెలుసుకోవాలంటే అర్థంతరమేమిటి? స్పీకర్ ప్రభుత్వ రక్షణకు ప్రయత్నిస్తున్నారని మీరు ఎందుకనుకోవాలి? ఎవరి సమర్థన మాకు అక్కరలేదు, మా కాళ్ళమీద మేము నిలబడతాము."

శ్రీ కొండా లక్ష్మణ్ ఏదో చెప్పబోతుండగా ముఖ్యమంత్రి ఆయన వైపు వేలు పెట్టి చూపిస్తూ "మీరు సంబంధం లేని వంద అంశాల గురించి మాట్లాడవచ్చు. అయితే అంతమాత్రాన మాకు జరిగేనష్టమేమీ లేదు" అని అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సి. రాజేశ్వరరావు అపార్థాలను తొలగించడానికిప్రయత్నించారు కాని ఆ ఉద్రిక్తతలో ఉభయ పక్షాల వారు పెక్కు వ్యాఖ్యలు చేశారు. వ్యక్తి దూషణలకు దిగవలదని స్పీకర్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. రికార్డులను పరిశీలించాలని శ్రీ కొండా లక్ష్మణ్ స్పీకర్‌ను కోరారు. స్పీకర్ వెంటనే స్టెనోను పిలిచి కార్యక్రమాల రికార్డు వకలును అందజేశారు.

పరిస్థితి ప్రశాంతంగా మారినట్టు కనబడింది. శ్రీ లచ్చన్న తమ ప్రసంగం తిరిగి ప్రారంభించారు. హైకోర్టు తీర్పు గురించి ప్రస్తావించారు. హైకోర్టు వ్యాఖ్యల దృష్ట్యా ముఖ్యమంత్రి రాజీనామాచేయాలని ఆయనఅన్నారు.

"అయితే ముఖ్యమంత్రి తమకేమీ తెలియనట్టు తమ టోపీ మాత్రం అటుఇటు సర్దుకుంటూ వుంటాడు" అని ఆయన అన్నారు.

శ్రీ లచ్చన్న మామూలుగా చేసిన ఈ వ్యాఖ్య ముఖ్యమంత్రిని ఉద్రిక్త పరచినట్టుంది.

"నేను ఎన్నిసార్లు టోపీ తిప్పుకొంటూ వుంటానో అన్నిసార్లు, అంతకాలం మీ బుర్ర తిరుగుతూ వుంటుంది" అని ముఖ్యమంత్రి అన్నట్టుగా వినిపించింది.

"మీ బుర్ర తిరుగుతూవున్నంతకాలం మా తల తిరుగుతూ వుంటుంది" అని శ్రీ లచ్చన్న తిరిగి వ్యాఖ్యానించారు.

కృష్ణా, గుంటూరు జిల్లాల్లో శ్రీ సంజీవరెడ్డి పర్యటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4— కృష్ణా, గుంటూరు జిల్లాలలో మార్చి 13 నుంచి రెండు రోజులపాటు ప్రతిపక్ష కాంగ్రెసు నాయకులు శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ అశోక మెహతా, శ్రీ వెండేకంటి వెంకట సుబ్బయ్య గారులు పర్యటిస్తారు.

ఈ ముగ్గురు నాయకులు 13వ తేదీ ఢిల్లీ నుంచి హైదరాబాద్ వస్తారు. ఆ మరుసటి రోజు కంకిపాడులో కాంగ్రెసు కార్యాలయం ప్రారంభోత్సవ సభలో పాల్గొంటారు.

వారు తెనాలి సందర్శించి అక్కడ దార్ ఆసోసియేషన్‌లో ప్రసంగిస్తారు. ఆ తర్వాత కొల్లిపరలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారు.

15వ తేదీన శ్రీ సంజీవరెడ్డి, శ్రీ వెంకట సుబ్బయ్య విజయవాడ వెడతారు. శ్రీ అశోక మెహతా హైదరాబాద్ వెళ్ళి అక్కడ నుంచి ఢిల్లీ చేరతారు.

ఆంధ్ర ప్రతిపక్ష కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్య మార్చి 11, 12 తేదీలలో కృష్ణా జిల్లాలో పర్యటించి కార్యకర్తల సమావేశాలలో ప్రసంగిస్తారు.

కృష్ణాజలాల వివాదం

ప్రకటనలను ట్రిబ్యునల్‌కు దాఖలు చేసినట్టు శ్రీ వీరేంద్రపాటిల్ వెల్లడి

బెంగుళూరు, మార్చి 4—నదీజలాల సమస్యకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలు, ఉత్తరాలు కృష్ణాజలాల ట్రిబ్యునల్‌కు దాఖలు చేయడం జరిగిందని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ రాష్ట్ర అసెంబ్లీలో చెప్పారు.

ట్రిబ్యునల్ వివారణ జులైలో ఢిల్లీలో ప్రారంభమవుతుందని ఆయన చెప్పారు.

ఉపాధ్యాయులపై విద్యార్థులపై పోలీసుల అత్యాచారం

శ్రీ వి. బి. రాఘవాచారి ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 4—హైదరాబాద్‌లోని ఒక కాలేజి వద్ద విద్యార్థులను ఉపాధ్యాయులను పోలీసులు ఫిబ్రవరి 24వ తేదీన తీవ్రంగా కొట్టినట్టు ఆరోపిస్తూ ఆ సంఘటనపై న్యాయవిచారణ జరపాలని శ్రీ వి. బి. రాఘవాచారి రాష్ట్ర శాసన మండలిలో కోరారు.

పోలీసులు కాలేజి ఆవరణలో ప్రవేశించి విద్యార్థులను, ఉపాధ్యాయులను దారుణంగా కొట్టారని ఆయన ఆరోపించారు.

ఈ విషయంపై ఆయన తెచ్చిన సావధాన తీర్మానానికి జవాబిస్తూ, సమాచార శాఖ మంత్రి శ్రీఎ.వాసుదేవరావు పోలీసులు కాలేజి ఆవరణలోనికి ప్రవేశించారన్న ఆరోపణలను ఖండించారు.

విద్యార్థులు కాలేజి వెలువల నుంచి పోలీసులపై రాళ్ళు విసరడం ప్రారంభించగా వారిని చెదర గొట్టడంకోసం పోలీసులు బల ప్రదర్శన మాత్రమే చేశారని మంత్రి వివరించారు. ఆ సంఘటనతో సంబంధం కలదన్న ఆరోపణపై ముగ్గురు విద్యార్థులను అరెస్టు చేసినట్టు ఆయన చెప్పారు.

మంత్రి ప్రకటన పూర్తిగా అసత్య పూరితమైనదని శ్రీ రాఘవాచారి పేర్కొన్నారు. ఆ సంఘటనపై న్యాయ విచారణ జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో దుర్భిక్ష ప్రాంతాలు

శాసనసభలో ఉపముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 5 — రాష్ట్రంలో నిరంతరం దుర్భిక్షానికి గురిఅవుతున్న తాలూకాలు మొత్తం 74 వున్నాయని ఉప ముఖ్యమంత్రి శ్రీ జె.వి. నరసింగరావు నేడు శాసన సభలో తెలియజేశారు.

ఈ 74 తాలూకాలలో 33 తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆయన వివరించారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, తరచుగా కరవుకు గురి అవుతున్న ప్రాంతాలుగా ఏ ప్రాంతాన్ని ప్రకటించలేదని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ 74 తాలూకాలలో అనంతపురంలో 11, చిత్తూరులో 8, కడపలో 8, కర్నూలులో 13, నెల్లూరులో 7, గుంటూరులో 4, హైదరాబాద్‌లో 4, మహబూబ్‌నగరంలో 10, నల్లగొండలో 7, వరంగల్లు, మెదక్ జిల్లాలలో చెరిఒక తాలూకాలు కలవని ఉప ముఖ్యమంత్రి వివరించారు.

ఈ ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలో ప్రత్యేక కేటాయింపు జరపాలని ప్రతిపాదించబడినట్టు ఆయన తెలియజేశారు.

ఈ ప్రాంతాలలో భూగర్భజల నిధుల సర్వేకు స్పెషల్ ఆఫీసర్‌ను రాష్ట్రప్రభుత్వం నియమించినట్టు శ్రీ నరసింగరావు ప్రకటించారు.

అనుబంధ ప్రశ్నలకు ప్రత్యుత్తరమిస్తూ, ఈ సంవత్సరపు మొత్తం 7,739 లక్షలలోను రాయలసీమలో 14 కోట్ల అయిదు లక్షలు వెచ్చించదలచినట్టు ఆయన తెలియచేశారు.

భారత విదేశాంగ నీతిపై నిపుణుల సలహాలు

న్యూఢిల్లీ, మార్చి 5—విదేశ విధానంపై ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడానికి నిపుణుల మండలులను నియమించాలని ప్రతిపాదించారు. ఆ మండలులలో నిపుణులను యూనివర్శిటీలు, ప్రభుత్వేతర సంస్థల నుంచి ఎన్నికచేసుకొంటామని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

శ్రీ చిత్తాబసు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ అంతర్జాతీయ పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆ నిపుణుల అంచనాలు, అభిప్రాయాలు తెలుసుకొనడం ఉద్దేశమని ఆయన వివరించారు.

"ప్రత్యేకంగా నిర్దిష్టమైన సమాచారం ఇవ్వడానికి వారికి అస్కారం వుండదు"అని శ్రీ దినేష్‌సింగ్ చెప్పారు.

ఈ మండలులలో వుండడానికి సలహాలు ఇవ్వడానికి అర్హులని తలంచబడిన వారిని మంత్రిత్వ శాఖ ఎన్నిక చేస్తుందని ఆయన శ్రీ రామసహాయ్ అడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తరంగా చెప్పారు

బెంగాల్ ఫ్రంట్‌లో సంక్షోభం

బంగ్లా కాంగ్రెసుచే సమావేశం బహిష్కరణ

కలకత్తా, మార్చి 4 — ఇవాళ రాత్రి జరగవలసిన యునైటెడ్ ఫ్రంట్ సమావేశాన్ని బహిష్కరించాలని బంగ్లా కాంగ్రెసు ఆకస్మికంగా నిర్ణయించడంతో ఫ్రంట్‌లో సంక్షోభం తీవ్రరూపం దాల్చింది.

బషీర్‌హాట్ నియోజక వర్గంనుంచి లోకసభకు ఇటీవల జరిగిన ఉపఎన్నికలో తమ అభ్యర్థికి వ్యతిరేకంగా మార్క్సిస్టు కమ్యూనిస్టువాళ్ళే ప్రచారం చేసినందుకు నిరసనగా తాము ఫ్రంట్ సమావేశాన్ని బహిష్కరించినట్టు బంగ్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సుశీల్ కుమార్ ధారా చెప్పారు.

పాకిస్తాన్‌కు రష్యా టాంకుల సరఫరా

లోకసభలో రక్షణ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ ధ్రువీకరణ

న్యూఢిల్లీ, మార్చి 4—పాకిస్తాన్‌కు సోవియెట్ యూనియన్ టి-54, 5—55 టాంకులను సరఫరా చేసినట్టు రక్షణ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నేడు లోక సభలో ధ్రువీకరించారు.

శ్రీ రంజిత్ సింగ్ అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ పాకిస్తాన్‌కు ఎన్ని టాంకులు సరఫరా చేసినది విశ్వసనీయమైన సమాచారం అందినప్పటికీ దాన్ని వెల్లడించడం అభిలషణీయం కాదని అన్నారు.

పరిశ్రమల జాతీయకరణ సమస్య

రాజ్యసభలో ప్రధాని శ్రీమతి గాంధీ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 5 — జాతీయకరణ కోసం జాతీయం చేయడంపట్ల ప్రభుత్వానికి విశ్వాసంలేదని, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు రాజ్యసభలో చెప్పారు.

జాతీయకరణ వెనుక ప్రయోజనం కూడా ఉండాలని ఆమె చెప్పారు.

దేశంలోని అన్ని కీలక పరిశ్రమలను జాతీయంచేసే విషయం గురించి, ఇటీవల ప్రాన్ఫా వత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలో తెలియజేశారా? అని తాను తెలుసుకోగోరుతున్నానని, జనసంఘ్ సభ్యుడు డాక్టర్ భాయ్ మహావీర్ అడిగిన దానికి సమాధానంగా ప్రధాని ఈ విషయం చెప్పారు.

అంతకుముందు ప్రధాన ప్రశ్నకు ఆర్థిక శాఖ సేట్ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కార్ సమాధానం చెబుతూ ఆ పత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలో ప్రధానమంత్రి మిశ్రమ ఆర్థిక విధానంపట్ల ప్రభుత్వం విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూనే, ఆర్థికవిధానంలోని కీలక స్థానాలు ప్రభుత్వం చేతిలో ఉండాలనినొక్కి చెప్పారని ఆయన తెలియజేశారు, ఏ పరిశ్రమనైనా జాతీయంచేసే సమస్యనుగురించి ప్రధాని ప్రస్తావించలేదని శ్రీ ఖాడిల్కార్ చెప్పారు.

ఆర్థిక విధానంలో కీలకస్థానాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి, కీలక పరిశ్రమలను జాతీయం చేయడానికి లేదా ఎమిటి? అని శ్రీ మహావీర్ ప్రశ్నించారు.

ఎరపతికి సంబంధించి కీలక స్థానం బ్యాంకుల చేతులలో ఉందని అందువలననే కొన్ని బ్యాంకులను జాతీయం చేయడం జరిగిందని శ్రీ ఖాడిల్కార్ వివరించారు, ఉక్కు, కుమారు, ఎరువులవంటి ఇతర పరిశ్రమలలో పూర్తి కంట్రోలు వుండాలని ప్రభుత్వం కోరుతున్నదని ఆయన చెప్పారు. దేశ ఆర్థిక విధానంలో కీలకపాత్ర వుండాలని ప్రభుత్వం కోరుతున్నదని, అప్పుడే, ప్రభుత్వానికి పూర్తి అజమాయిషీ వుంటుందని ప్రభుత్వం భావిస్తున్నదని శ్రీ ఖాడిల్కార్ చెప్పారు.

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో తీవ్రగందరగోళం

ఒక సవరణపైఓటింగ్‌లోస్పీకర్ ఏర్పాట్లకు నిరసనగా ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

లక్నో, మార్చి 4—

గవర్నర్ ప్రసంగానికి అభినందనలుతెలిపే తీర్మానానికి ఎస్. ఎస్. పి. ప్రతిపాదించిన సవరణపై ఓటింగ్‌లో స్పీకర్‌చేసిన ఏర్పాట్లకు ప్రతిపక్ష కాంగ్రెసు, జనసంఘం, స్వతంత్ర, ఎస్. ఎస్. పి. సభ్యులు నిరసన తెలియజేసినప్పుడు సభలో పెద్దగందరగోళం జరిగింది.

చర్చ సందర్భంలో గవర్నర్ ప్రసంగానికి ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ జైస్వాల్ ఒక సవరణ ప్రతిపాదించారు. అరుందావు ఎకరాలుగల భూ కమతాలపై శిస్తు రద్దుచేస్తూచేసిన అర్డినెన్స్ స్థానంలో శాసనం విషయమై గవర్నర్ ప్రస్తావించనందుకు నిరసన తెలియజేస్తూ ఆయన సవరణ ప్రతిపాదించారు.

సవరణపై ఓటింగ్‌కు బదులు సభ్యులు తమ అభిప్రాయానికి అనుగుణంగా ఓటు చేసుకొనడానికి వీలుగా రెండు బ్యాలెట్ పెట్టెలు (అవును, కాదు) పెట్టగలనని చెప్పారు.

గతంలో తనకు ముందువున్న స్పీకర్ శ్రీ జగదీశ్ శరణ్ అగర్వాల్ ఇదే పద్ధతి అవలంబించారని ఆయన చెప్పారు.

దానితో ప్రతిపక్ష సభ్యులు రెచ్చిపోయి ఓటింగ్ జరగడానికి తాము అంగీకరించబోమని కేకలు వేశారు.

"మేము రహస్య ఓటింగ్" కోరుతున్నామని ప్రతిపక్ష సభ్యులు సవాలు చేశారు.

ప్రభుత్వ పక్ష సభ్యులు తమ సీట్లలో కూర్చొని నియంతృత్వాన్ని అంగీకరించబోమని కేకలు వేశారు.

రెండు బ్యాలట్ పెట్టెలను తీసుకొనిరాగా ప్రతిపక్ష కాంగ్రెసు సభ్యుడు ఒకడు దుమికి ఒక పెట్టెను బద్దలు కొట్టడానికి యత్నించాడు.

విధానసభ గాడ్డఅపెట్టెను తీసుకొనిపోయి తగు స్థలంలో పెట్టారు.

చరణ్ సింగ్ ప్రభుత్వానికి తొలి విజయం

అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ప్రతిపక్షాల సవరణ ఓటమి

లక్నో, మార్చి 4— ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణ వీగిపోయింది. ఈ సవరణకు వ్యతిరేకంగా 231 మంది ఓటు చేశారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎ. ఆర్. జైస్వాల్ ప్రతిపాదించిన ఈ సవరణపై ఓటింగ్ జరగాలని ప్రతిపక్షాలు పట్టుపట్టగా ఓటింగ్ తీసుకొన్నారు.

ఈ తీర్మానానికి అనుకూలంగా ముగ్గురు పి. ఎస్. పి. సభ్యులు ఓటు చేశారు. అరుందావు ఎకరాలలోపు భూకమతాలపై భూమి శిస్తును రద్దుచేస్తూ ఆర్డినెన్సు శాసనం ప్రతిపాదించగలమని గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించనందుకు నిరసన తెలియజేస్తూ ఈ తీర్మానం ప్రతిపాదించారు.

హరియానాలో మద్యనిషేధం రద్దు

రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

చండీఘర్, మార్చి 4— రాష్ట్రంలోని పాక్షిక మద్యనిషేధం విధానాన్ని రద్దు చేయాలని హరియానా ప్రభుత్వం నిర్ణయించింది. ఇదివరకు వారానికి రెండు రోజులు మద్యనిషేధం అమలుజరిపేవారు. ఇప్పుడు ఇక అసలు మద్యనిషేధం వుండదు.

అయితే ఏడు జిల్లాలలోను మొహిందర్‌గర్ జిల్లాలో మాత్రం వచ్చే ఆరిక సంవత్సరం అంతా మద్యనిషేధం అమలుజరపాలని నేడు సమావేశమైన రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించింది.

ప్రెస్‌కౌన్సిల్ సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 4—ప్రెస్‌కౌన్సిల్ సవరణబిల్లుకు ప్రభుత్వం ప్రతిపాదించిన రెండు సవరణలతో రాజ్యసభ నేడు ఆమోదించింది.

ప్రెస్‌కౌన్సిల్ చట్టంలో అవసరమైన మార్పులను సూచించడానికి 1968 జనవరిలో నియమించిన సలహాసంఘం సిఫారసు అమలుకు ఈ బిల్లును ఉద్దేశించారు. ఈ బిల్లును లోక సభ ఆమోదించవలసి వుంటుంది.

రెండు రోజుల చర్చకు రేడియో సమాచార శాఖ స్టేట్ మంత్రి శ్రీ బి. కె. గుజ్రాల్ సమాధానం చెబుతూ ఈ బిల్లుక్రింద కొత్తగా ఇచ్చిన అధికారాలతో ప్రెస్ కౌన్సిల్ పరింత సమర్థంగా పనిచేయగలదని చెప్పారు.

దేశంలో ప్రచార సాధనాలకు విదేశాల నుంచి డబ్బు ఏదైనా అందుతున్నదీ లేనిదీ పునర్నిర్మించబడిన ప్రెస్ కౌన్సిల్ దర్యాప్తు చేయగలదని శ్రీ గుజ్రాల్ చెప్పారు.

కేంద్రం సలహా మేరకు బియ్యం రేషన్ తగ్గిస్తూ కేరళ ప్రభుత్వం ప్రకటించినట్టు త్రివేంద్రం వార్త.

మూడు నెలలలో వంశధార ప్రాజెక్టుకు శంకుస్థాపన

రాష్ట్ర శాసనసభలో మీడియం ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ నారపరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 5—

వచ్చే రెండు, మూడు నెలలలో వంశధార ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయసంకల్పించినట్టు మీడియం ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ నారపరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో తెలియజేశారు.

శ్రీ టి. పాపారావు, మరికొందరు కలసి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ మంత్రి ఈ విషయం చెప్పారు. ముఖ్యమంత్రి గత రాత్రి కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుతో సంప్రతించారని, వచ్చే మూడు నెలలలో ఆ ప్రాజెక్టుకు శంకుస్థాపనచేయగలమని ఆశిస్తున్నామని శ్రీ నారపరెడ్డి వెల్లడించారు.

అణు విద్యుచ్ఛక్తిలో వాటా

డాక్టర్ టి. ఎస్. మూర్తి అడిగిన ఒక ప్రశ్నకు, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు సమాధానం చెబుతూ తమిళనాడులోని కల్పకంవద్ద ఉత్పత్తిఅయ్యే అణు విద్యుచ్ఛక్తిలో వాటా యివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని, కేంద్రం సమాధానంకోసం ఎదురు చూస్తున్నామని ఆయన చెప్పారు.

నాల్గవ ప్రణాళిక మధ్యకాలానికి రాష్ట్రంలో 300 మెగావాట్ల విద్యుచ్ఛక్తి కొరత వుండవచ్చునని భావిస్తున్నట్టు శ్రీ బి. నిరంజనరావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

మురుగునీటి పథకాలు

శ్రీ సత్యనారాయణరాజు అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానం చెబుతూ, కృష్ణా, గోదావరి డెల్టాలలో మురుగునీటి పథకాలకు 1969-70 రివైజుడు బడ్జెట్‌లో మూడు కోట్ల రూపాయలు కేటాయించినట్టు శ్రీ నారపరెడ్డి చెప్పారు. అమలుజరపనున్న పథకాల వివరాలను మంత్రి తెలియజేశారు.

కాకతీయ విశ్వవిద్యాలయం

తెలంగాణా జిల్లాల అవసరాలను తీర్చడానికి కాకతీయ విశ్వవిద్యాలయం ప్రస్తుతం ప్రారంభించే ప్రతిపాదన లేదని, శ్రీ జి. శివయ్య అడిగిన ప్రశ్నకు సమాధానం విద్యాశాఖ మంత్రి చెప్పారు.

స్టేట్ బ్యాంకి మాజీ ఛైర్మన్ దహేజియా నిష్క్రమణ

బొంబాయి, మార్చి 5— స్టేట్ బ్యాంకి మాజీ ఛైర్మన్ శ్రీ వి. టి. దాహేజియా నేటి ఉదయం ఆదుగంటలకు ఇక్కడ తమ గృహంలో కార్నొరి ధ్రాంబోసిస్ వచ్చి మరణించారు.

ఆయన వయస్సు 62 సంవత్సరాలు.

శ్రీ దాహేజియాకు ముగ్గురు కుమారులు ఇద్దరు కుమార్తెలు వున్నారు.

ఒక కుమారుడు వాషింగ్టన్‌లో వున్నాడు.

వారం రోజుల క్రితమే బెన్నెట్ కోల్మన్ కంపెనీ జనరల్ మేనేజర్‌గా ఆయన భార్య తలు స్వీకరించారు.

అంత్య క్రియలు నేటి సాయంత్రం జరుగుతాయి.

హరిజనవాడలో కల్లు త్రాగగా తొమ్మండుగురి దుర్మరణం

తంజావూరు, మార్చి 5 - మొన్న తంజావూరు జిల్లాలోని కీలకాడు అను హరిజనవాడలో కల్లు త్రాగగా తొమ్మండుగురు మరణించినట్టు, మరి ఎనిమిదిమంది ప్రమాద స్థితిలో వున్నట్టు తెలియచ్చింది.

కల్లులో ఏదో విషం కలిసివుండి వుంటుందని అనుమానిస్తున్నారు. పోలీసులు ఈ సంఘటన గురించి దర్యాప్తు జరుపుతున్నారు.

విషబాధితులైన ఎనమందుగురు అసుపత్రిలో చికిత్సపొందుతున్నారు.

పశ్చిమ బెంగాల్‌లో పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

మైన రాజకీయ సమస్య అని, అందు వల్ల పరిస్థితి జాగ్రత్తగా అంచనావేసి, వ్యవహరించవలసి ఉందని శ్రీ చవాన్ చెప్పారు. శ్రీ చవాన్ ప్రసంగానికి, మార్క్సిస్టు సభ్యులు శ్రీ ఎ. పి. చటర్జీ, శ్రీ కె. పి. సుబ్రహ్మణ్యమేనన్ తరచుగా అంతరాయాలను కలుగచేస్తూ వచ్చారు.

అయినప్పటికీ, పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలనను ఎందుకు విధించలేదని ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్.డి. మిశ్రా అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, రాష్ట్రపతి పాలన గురించి తేలికగా ఆలోచించకూడదని, ఒక నిర్ణయం తీసుకునే ముందు, దానిని గురించి తీవ్రంగా ఆలోచించవలసి వుందని శ్రీ చవాన్ చెప్పారు.

చైనా, పాకిస్తాన్ నుంచి ఉగ్రవాదులకు ఆయుధాలు సప్లయి అవుతున్న విషయం ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని అధికార కాంగ్రెస్ సభ్యులు శ్రీ కులకర్ణి, శ్రీ కృష్ణకాంత్ ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు.

సభ్యుల ఆందోళనలో ఏకీభవిస్తూ పరుక్కావద్ద కూడా కొంత ఇబ్బంది ఉందని రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతించి ప్రభుత్వం చర్

గుడివాడ మునిసిపాలిటీ

ప్రకటన

1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టంలోని సెక్షన్ 81 (2), 83 మరియు 85 ననుసరించి చేయబడిన ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా, 1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘముల చట్టములో 81, 83 మరియు 85 సెక్షన్‌ల అనుసరించియున్నూ, మరియు 18-9-67 తేదీగల జి. ఓ. ఎంఎస్. నెం. 749చు ఎం. ఎ ననుసరించియున్నూ గుడివాడ మునిసిపల్ సరిహద్దులలోగల భవనములు మరియు ఖాళీ స్థలములపై ది. 1-4-1970 తేదీ నుండి ఈ క్రింది షెడ్యూల్‌లో నుదహరించిన రేట్ల ప్రకారము సంవత్సరమువారీ ఆస్తి పన్నులు. మూలధనము విలువ ప్రాతిపదికపైనను విధించుటకు గుడివాడ పురపాలకసంఘమువారు ది. 28-2-1970 తేదీ గల నెం 738 చు తీర్మానములో ఉద్దేశింపబడినది. ఈ నోటీసు ప్రకటన తేదీ లగాయతు ఒక నెల రోజులలోగా ఆక్షేపణలు వున్నయెడల గుడివాడ మునిసిపల్ సెక్రటరీగారికి లిఖితపూర్వకముగా దాఖలు చేయవలయును. సకాలములో రాని ఆక్షేపణలు పరిగణించబడవు.

ఆస్తి పన్ను

గుడివాడ మునిసిపల్ ఏరియాలోనున్న భవనములపైనను, మరియు భవనములచే ఆక్రమింపబడిన లేక అనుకొనియున్న, మరియు చేర్చబడియున్న ఖాళీ స్థలములపైనిన్న ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టములోని సెక్షన్ 85 ప్రకారము పెట్టుబడి ధనము విలువపైనను, మరియు అద్దె విలువపైనను సాంవత్సరిక పన్ను గ్రేడు విధానము ప్రకారము (కాంపొనెంటు పార్టు) వాటికి ఎదురుగా చూపబడిన రేట్లతో విధింపబడును.

షెడ్యూల్ : ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములో 85 (2) ఎ సెక్షన్ ప్రకారము భవనములు మరియు ఖాళీ స్థలములు.

1 వ విభాగము :- ది. 1-4-1970 తేదీ నుండి భవనములకు మరియు ఖాళీ స్థలములకు పెట్టుబడి విలువ ననుసరించి నూటికి సంవత్సరమునకు ఎన్ను రేట్లు.

గ్రేడెడ్ విధానము

వ.నెం.	భవనములు లేక ఖాళీ స్థలముల విలువ	సాధారణ ఏసులకు పన్ను	నీటిపన్ను	డ్రెయినేజి పన్ను	లైటింగు పన్ను	పాకీపని పన్ను	మొత్తము
		రు.పై.	రు.పై.	రు.పై.	రు.పై	రు.పై.	రు.పై.
1.	రు 1 నుండి రు 10,000 వరకు	0-09	0-07	0-02	0-04	0-03	0-25
2.	రు 10,001 నుండి రు 25,000 వరకు	0-18	0-14	0-04	0-08	0-06	0-50
3.	రు 25,001 నుండి రు 50,000 వరకు	0-27	0-21	0-06	0-12	0-09	0-75
4.	రు 50,001 నుండి రు 1,00,000 వరకు	0-36	0 28	0-08	0-16	0-12	1-00
5.	రు 1,00,001 నుండి మించియున్న	0-54	0-42	0-12	0-24	0-18	1-50

(1) విద్యాపన్ను మొత్తము ఆస్థిపన్నుపై రు. 100/-కు రు 10/-ల చొప్పున విధించబడును.

2. సాంవత్సరిక ఆస్తిపన్నుపై (విద్యాపన్ను మినహా)రూపాయి 1కి రు. 0-04 చొప్పున లైబ్రరీసెస్సు విధింపబడును;మరియు

3. 1958 సం॥ ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియా సర్‌ఛార్జీ చట్టములోని విధులమేరకు భవనములపై విధించిన ఆస్తిపన్నుపై సర్‌ఛార్జీ విధింపబడును.

2 వ విభాగము: బాడుగకు ఇవ్వబడిన భవనములు, వాటికి ఆనియున్న స్థలములు మరియు వ్యవసాయమునకు ఉపయోగింపబడిని ఖాళీ స్థలములపై ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని 85 (2) (బి) సెక్షను ప్రకారము 1-4-70 తేదీ నుండి ఆస్తి పన్నుపై విధించు పన్నురేట్లు

పాలుసరి అద్దె విలువపై రు 100/-కు పన్నురేట్లు

గ్రేడెడ్ విధానము

ఆస్తిపన్నుయొక్క వివరము	సంవత్సర అద్దె విలువ		
	రు 1నుండి రు 600/-వరకు	రు 601నుండి రు 1200వరకు	రు 1201నుండి అంతకు పైన
1. సాధారణ ఏసులకు పన్ను	9%	10%	11%
2. నీటి పన్ను	7%	8%	9%
3. డ్రెయినేజి పన్ను	2%	2%	2%
4. లైటింగు పన్ను	4%	5%	5%
5. పాకీ పని పన్ను	3%	3%	3%
మొత్తము	25%	28%	30%

1. విద్యాపన్ను మొత్తము ఆస్తిపన్నుపై రు 100/-కు రు 10/-ల చొప్పున విధింపబడును.

2. సాంవత్సరిక ఆస్తిపన్నుపై (విద్యాపన్ను మినహా) రూపాయి 1కి రూ 0-04 చొ॥న లైబ్రరీ సెస్సు విధింపబడును.

3. 1958 సంవత్సరము ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియా సర్‌ఛార్జీ చట్టములోని విధులమేరకు భవనములపై విధించిన ఆస్తిపన్నుపై సర్‌ఛార్జీ విధింపబడును.

3 వ విభాగము: ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని 85 (3) (a) సెక్షను ప్రకారము, స్వంతదారునిచే ఉపయోగింపబడు లేదా ఆక్రమింపబడు వ్యవసాయమునకు ఉపయోగింపబడని ఖాళీ స్థలములపై పన్నులు.

మూలధనము విలువపై పన్నురేటు సంవత్సరమునకు ది 1-4-'70 నుండి

ఆస్తిపన్నుయొక్క వివరము	ఖాళీస్థలములయొక్క మూలధనము "విలువ"పై సంవత్సమునకు మాటికి
1. సాధారణ ఏసులకు పన్ను	½%
2. నీటి పన్ను మరియు డ్రైనేజి పన్ను	½%
3. లైటింగు పన్ను	⅛%
4. పాకీ పని పన్ను	⅛%
మొత్తము	1¼%

1. విద్యాపన్ను, ఆస్తిపన్నుపై మాటికి రు 10/-ల చొప్పున విధింపబడును.

2. సాంవత్సరిక ఆస్తిపన్నుపై రూ 1కి 0-04 చొప్పున లైబ్రరీ సెస్సు విధింపబడును.

4. మినహాయింపులు : ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టము సెక్షను 88 (5) ప్రకారము యే కట్టడము లేక స్థలము యొక్క మూలధనము విలువ 400 రూపాయలకు మించనియెడల సాంవత్సరిక అద్దె విలువ 36 రూపాయలకు మించనియెడల సదరు చట్ట నిబంధనల ననుసరించి పన్ను మినహాయించబడును. అయితే, సదరు ఆసామి పన్ను విధింపబడిన యెటువంటి ఇతర స్వంత భవనముగాని, స్థలము కలిగియుండుటగాని, వృత్తిపన్నుగాని, ఆదాయపుపన్ను చెల్లించువారుగా కాని యుండరాదు.

5. జి. ఓ. ఎంఎస్. నెం. 41 రు ఎం. ఎ. ది 25-1-'68 తేదీగల ప్రభుత్వ ఉత్తర్వులలో పేర్కొనబడిన 3 వ రూలు ననుసరించి మూలధనపు విలువలో తఱుగుల (Depreciation) రేటును మరియు 11 వ రూలు ననుసరించి రిబేటును నెం. 738 రు ది 28-2-'70 తేదీగల కౌన్సిలువారి తీర్మానములో అవలంబించుటకు తీర్మానించియున్నారు.

వివరణ : ఒకే కట్టడములో స్వంతదారుడు (ఓనర్) వాడుకొను భాగమునకు మూలధనపు కిమ్మత్తుపైనను (Capital value) మరియు అద్దెకిచ్చిన భాగమునకు సాంవత్సరిక అద్దె విలువపైనను ఆస్తిపన్ను విధింపబడును.

(సం) ఎమ్. ఎస్. వరప్రసాదరావు,
కార్యదర్శి.

మున్సిపల్ ఆఫీసు, గుడివాడ,
ది. 4-3-'70

రాష్ట్రంలో అధ్వాన్నంగా వున్న జైళ్ల పరిస్థితి

ఆధునిక పద్ధతులలో మెరుగుపరచాలని శాసనసభలో పలువురు సభ్యుల సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 5—

రాష్ట్రంలో జైళ్ళ పరిస్థితులు, పోలీసుల పరిస్థితులు చాలా అధ్వాన్నంగా ఉన్నాయని, ఈ శాఖలను ఆధునిక పద్ధతులలో తీర్చిదిద్దవలసిన అవసరం ఎంతైనా వున్నదని నిన్న ఉదయం శాసనసభలో జరిగిన చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు పేర్కొన్నారు.

రాష్ట్రంలోని రాజమండ్రి, ముషీరాబాద్, చంచల్‌గూడా జైళ్ళు పురాతన కట్టడాలలో, అధ్వాన్న పరిస్థితులలో వున్నాయని, ఖైదీలకు సౌకర్యాలతోబాటు, జైళ్ళ అధికారుల స్థితిగతులు మెరుగుపరచాలని, తెలంగాణా ఐక్యసంఘటన సభ్యుడు శ్రీ మణిక్‌రావు డర్పను ప్రారంభిస్తూ అన్నారు.

ఖైదీలకు, సాధారణ మానవునికి లభించే ఆహారం కూడా లభించడంలేదని, ప్రభుత్వ వాణిజ్య సంస్థ సరఫరా చేసే నియ్యం చాలా అధ్వాన్నంగా వుంటున్నాయని ఆయన అన్నారు.

జైళ్ళ నిర్వహణలో జరుగుతున్న అవకతవకలను ప్రభుత్వం గమనించి, జైళ్ళ వ్యవస్థను మార్చవలసిన అవసరం వుందని శ్రీ మణిక్‌రావు అన్నారు.

ఇరవై సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారి కాలంలో నియామకం జరిగిన, జైళ్ళ అధికారుల సంఖ్య, ఇంతవరకూ మారలేదని పేర్కొంటూ, పెరిగిన ఖైదీల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని, అధికారుల సంఖ్యను పెంచాలని, జైలర్‌కు కనీసం 200-400 రూపాయల స్కేలు జీతం వుండాలని సూచించారు.

శ్రీ మణిక్‌రావు పోలీసు శాఖపై తన అభిప్రాయాలను వెల్లడిస్తూ, సమాజ రక్షణకు వారి పాత్ర ఎంతయినా వుందని,వారిలో లంచగొండితనాన్ని నిర్మూలించేందుకు, జీతాలు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పెంచాలని, వారి సంక్షేమానికి ఇతోధికంగా కృషి చేయాలని అన్నారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంపై విమర్శ

రాష్ట్ర భద్రత కొరకు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని తెచ్చామని, మంత్రి పేర్కొంటున్నా ఆ చట్టాన్ని ముఖ్యంగా మంత్రుల భద్రత కొరకే తెచ్చుకున్నారని వ్యాఖ్యానిస్తూ ఈ ప్రభుత్వం చేతిలో ఈ చట్టం దుర్వినియోగమౌతుందని, ప్రజలను రాజకీయంగా అవినీతిపరులుగా చేయడానికి వినియోగపడుతుందని హెచ్చరించారు.

పోలీసు కానిస్టేబుల్, హెడ్‌కానిస్టేబుల్, సబ్‌ఇన్స్పెక్టర్ జీతాల స్కేలును ఉదారంగా పెంచవలసిన బాధ్యత ప్రభుత్వానికి వున్నదన్నారు.

మంత్రుల దుష్ప్రచారం

మంత్రులు తమ పర్యటనలలో ఆంధ్ర ప్రాంతంలో ప్రత్యేక తెలంగాణా వారిని గురించి కించపరచే విధంగా మాట్లాడకూడదని. అంతగా ధైర్యం వుంటే, తెలంగాణా ప్రాంతంలో తమ అభిప్రాయాలను వెల్లడించుకోవచ్చునని శ్రీ మణిక్‌రావు అంటూ, మంత్రుల దుష్ప్రచారాలను తెలంగాణా ప్రజలు సహించరని హెచ్చరించారు.

పోలీసు అధికారుల ప్రమోషన్ల విషయంలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయని శ్రీ మణిక్‌రావు పేర్కొంటూ, సీనియర్లకు, విశ్వాసపాత్రులు ఈ శాఖలో ఎందరో వున్నారని, వీరికి ప్రమోషన్లు రావడం లేదని, మంత్రుల చుట్టూ తిరిగేవారికే ప్రమోషన్లు వస్తున్నాయని ఆయన అన్నారు.

పోలీసు సంక్షేమ నిధులలో కుంభకోణం

పోలీసు సంక్షేమమునకు ప్రోగుచేసిన నిధులలో కుంభకోణం జరుగుతున్నదని, ప్రభుత్వం దర్యాప్తు జరపాలని ఆయన అన్నారు.

శ్రీ కె. వి. గంగాధర్

కాంగ్రెస్ పక్ష సభ్యుడు శ్రీ కె.వి. గంగాధర్ మాట్లాడుతూ. రాష్ట్రంలో హత్యలు, దోపిడీలు పెరగడంపట్ల ఆందోళనను వెలిబుచ్చారు.

శ్రీ మహానంద విమర్శ

జన కాంగ్రెస్‌పక్ష సభ్యుడు శ్రీ ఆర్. మహానంద ప్రసంగిస్తూ, రక్షణ శాఖ గురించి మాట్లాడాలంటే, "కంబళిలో కరణం తిన్నట్టుగా" వుంటుందని, ఇది భక్షణ శాఖగా తయారైందని విమర్శించారు.

పోలీసు శాఖ తమ పరిశోధనలలో ఆధునిక విధానాలను అనుసరించాలన్నారు. కేసు విచారణలో వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు శాఖలో పెద్ద అధికారులను దీర్ఘకాలం ఒకేచోట ఉంచరాదని సూచించారు.

పోలీసుల సంక్షేమానికి ప్రభుత్వం ఇతోధికంగా కృషిచేయాలన్నారు.

జైళ్ళలో వైద్యసౌకర్యాలను మెరుగుపరచాలన్నారు.

శ్రీ బద్రి విశాల్ పిట్టి

ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ బద్రి విశాల్ పిట్టి మాట్లాడుతూ, హోం గార్డు మీద పెట్టే ఖర్చు వ్యర్థం అన్నారు. అంతగా కావలిస్తే వారిని పోలీసు శాఖలో తీసుకోవలసిందిగా సూచించారు.

కాంగ్రెస్ పక్షనేత శ్రీ మారె వెంకట నారాయణ ప్రసంగిస్తూ, పోలీసు శాఖను పటిష్ఠంచేసేందుకు డబ్బు కేటాయించాలన్నారు. పోలీసుల జీతాలు, దినభత్యాలు ఎక్కువగా పెంచాలన్నారు.

పి.డి.పి సభ్యుడు శ్రీ కె. ప్రభాకరరావు మాట్లాడుతూ, శైశవం బ్రాంచిని అధునికంచేయాలని, వారు సమర్థవంతంగా ఎనిచేసేందుకు జీతాలు పెంచాలని. వారి సంక్షేమానికి ప్రత్యేక విభాగాన్ని ప్రభుత్వ పక్షంగా ఏర్పాటుచేయాలన్నారు. పోలీసు శాఖలోని సాధకబాధకాలను పరిశీలించేందుకు ఒక కమిషన్‌ను వేయాలని సూచించారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యుడు శ్రీ నారాయణరెడ్డి మాట్లాడుతూ, బ్రిటిష్ ప్రభుత్వంలో వున్న సౌకర్యాలను మించి, ఇప్పుడు ఏమీ లేవని, కాబట్టి, ప్రస్తుత జనాభా ప్రాతిపదికపై పోలీసులను పెంచాలని సూచించారు. గ్రామాలలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పోలీసులకు జీపుల కొరత ఉందని అన్నాడు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ సి.వి.కె. రావు మాట్లాడుతూ, జైళ్ళలో ఖైదీలను చాలా క్రూరంగా చూస్తున్నారని అన్నాడు. పోలీసు యంత్రాంగం వర్గ దృక్పథంతో వ్యవహరిస్తున్నదని, దీన్ని మార్చాలని అన్నారు.

శ్రీ నరసింహారెడ్డి ప్రసంగం

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ బి. నరసింహారెడ్డి జైళ్ళ శాఖపై జరిగిన చర్చను ముగిస్తూ, మంత్రిగారి నివేదిక ప్రకారమే, ఆ సంవత్సరానికి ఆ సంవత్సరం నేరాలు, దోపిడీలు, హత్యలు పెరుగుతున్నాయని, అదే విధంగా అచూకీ తీయడంలో, నేర నిరోధంలో ఆ సంవత్సరానికి ఆ సంవత్సరం తగ్గుతున్నాయని, దీనినిబట్టి ఈ ప్రభుత్వం తమ పరిపాలనకు అనర్హతను, వైఫల్యాన్ని వెల్లడిచేస్తున్నదని అన్నాడు.

శ్రీకాకుళం, పరంగల్లు, ఖమ్మం జిల్లాలలో కొన్ని ప్రత్యేక ప్రాంతాలలో కల్లోలం ఉండగా, నగరాలకు నగరాలనే కల్లోల ప్రాంతాలుగా ప్రకటించడం పార్లమెంటు ప్రజాస్వామ్య మనుగుతో పోలీసు రాజ్యం సరియేనా ? అని ప్రశ్నించారు.

శ్రీ నరసింహారెడ్డి చాలా ఉద్రేకంలో తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ప్రజాస్వామ్యంచాటున కర్కశంగా, నిరంకుశంగా పోలీసు రాజ్యం స్థాపిస్తే, పాకిస్తాన్‌లో అయూబ్‌ఖాన్ ప్రభుత్వం, గతంలో రజాకార్లు, బ్రిటిష్ ప్రభుత్వం పతనమైనట్టే ఈ ప్రభుత్వం పతనమౌతుందని హెచ్చరించారు.

పోలీసులు భూస్వాములకు, ధనవంతులకే తప్ప బీదవారికి రక్షణ కల్పించరని శ్రీ నరసింహారెడ్డి ఆరోపించారు.

మంత్రి సమర్పించిన నివేదిక ప్రకారమే, పోలీసుల లంచాలు, నిలువుదోపిడీలతో ప్రజలు నలిగిపోతున్నారని. వారి ఆక్రందనలు వినవస్తున్నాయని, ప్రజలు భద్రతతో లేరని అర్థమౌతున్నదని శ్రీ నరసింహారెడ్డి వాదించారు.

పల్లెలలో అమాయక ప్రజలను పోలీసులు విపరీతమైన కష్టాలకు గురిచేస్తున్నారని రెండు, మూడు సంఘటనలు పేర్కొన్నారు.

శ్రీ పూల సుబ్బయ్య విమర్శ

కమ్యూనిస్టు పక్ష సభ్యుడు శ్రీ పూల సుబ్బయ్య చర్చలో పాల్గొంటూ, ఇది పోలీసుల రాజ్యమా? శ్రేయోరాజ్యమా? సోషలిస్టు సమానా రాజ్యమా? తెలియ జెప్పవలసిన బాధ్యత మంత్రి మండలిపై ఉన్నదని అన్నాడు.

ఇటీవలి వరకు రాష్ట్రంలో జరిగిన హరిజన హత్యలపట్ల ప్రభుత్వం తగు దర్యాప్తు జరిపించేందుకు ఒక కమిటీ వేసి, నేరస్తులను తగు విధంగా శిక్షించాలని కోరారు.

పోలీసుల సంక్షేమంపట్ల శ్రీ పూల సుబ్బయ్య మాట్లాడుతూ. వారికి స్వల్ప జీతాలు యిచ్చి, శాంతి భద్రతలు కాపాడాలంటే కష్టం. ప్రస్తుత జీవన ప్రమాణాలను దృష్టిలో పెట్టుకుని కరవుభత్యాన్ని, వేతనాలను సవరించాలని కోరారు.

రాజమండ్రి జైలు భూతల నరకమని పేర్కొంటూ. అక్కడి ఇనుప వంట సామగ్రిని వెంటనే మార్చాలన్నారు.

శ్రీమతి ఈశ్వరీబాయ్

రిపబ్లికన్ పక్ష సభ్యురాలు శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ మాట్లాడుతూ, తెలంగాణా వారిని ఆంధ్ర ప్రాంతపు జైళ్ళలో ఉంచకూడదని హెచ్చరించారు. ఖైదీ సంవత్సరం డబ్బును హెచ్చిస్తున్నా జైళ్ళ పరిస్థితులు మెరుగుకావడం లేదన్నారు.

శ్రీ వెంకట్రావు ప్రసంగం

స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ వై. వెంకటరావు మాట్లాడుతూ, పద్దుకు చాలా తక్కువ డబ్బును కేటాయించారన్నారు.

ప్రతిపక్షం చేసిన సూచనలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలన్నారు.

పోలీసు సిబ్బందిని పెంచాలని, వాహనాల సౌకర్యం ఇతోధికంగా చెయ్యాలని అన్నాడు.

రాష్ట్ర సర్వీసులో వున్న డి.ఎస్.పి.ల ప్రమోషన్‌ల విషయంలో ప్రభుత్వం ఉదారంగా ఉండాలని అన్నారు.

కాంగ్రెస్ పక్ష సభ్యుడు శ్రీ సి. అంజన్ రెడ్డి ప్రసంగిస్తూ, ప్రత్యేక వాదులు విద్యార్థులను ఉద్యమాలలోకి లాగవద్దని హెచ్చరించారు.

పోలీసుల ప్రమోషన్, డ్రెస్సు, కరవు భత్యం విషయంలో ఉదారంగా ఉండాలని అన్నారు.

జనసంఘ్ పక్ష సభ్యుడు శ్రీ సి. జంగారెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో పోలీసుల అత్యాచారాలు మితిమీరి పోతున్నాయన్నారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ పక్ష సభ్యుడు శ్రీ జి. సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్రంలో పెరుగుతున్న దోపిడీలు, హత్యలుచూస్తుంటే నిజంగా శాంతి భద్రతలు ఉన్నాయా అని అనిపిస్తున్నదన్నారు.

ఉరితీత పద్ధతిని రద్దుచెయ్యాలన్నారు. పోలీసులకు ప్రావిడెంట్ ఫండ్ వలెనే, భీమా పథకం ఏర్పరచాలని, వారి జీతాలను మెరుగుపరచాలని అన్నారు.

కాంగ్రెస్ పక్షసభ్యుడు శ్రీ ఎ. వెంకటరెడ్డి మాట్లాడుతూ, సక్సలైట్ల కార్యకలాపాలు ప్రజలలో భీతావహం కలిగిస్తున్నాయని, అదుపులో పెట్టుటకు పోలీసు స్టేషన్‌లను పెంచాలని అన్నారు.

శ్రీ వావిలాల ప్రసంగం

వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ, పోలీసులకు ఇవ్వవలసిన ప్రయాణపు భత్యం ఒక్కొక్కరికి వందలవరకు పేరుకుపోయిందని, వాటిని వెంటనే మంజూరుచెయ్యాలని అన్నారు. వారి జీతాలు పెంచే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందా ? అని ప్రశ్నించారు.

కమ్యూనిస్టు పక్ష సభ్యుడు శ్రీ శివయ్య ప్రసంగిస్తూ, పోలీసులకు, పోలీసు శాఖకు ఒక రూపం వచ్చినట్టుందని, ఈస్టిండియా కంపెనీ నుంచి ఇంతవరకు ధనవంతులకే కాని, పేదవారి హక్కులకు రక్షణ కల్పించే విధంగా లేదని అన్నారు. తిరువతిలో కార్మికులు తమ న్యాయమైన హక్కులకోసం సమ్మెచేస్తే, పోలీసులు వారిని అణచివేసేటిమెంటుకు వత్తాసుగా వున్నారని ఆరోపించారు.

ఆకాశవాణి

శనివారం, మార్చి 7

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, ప్రసార విశేషాలు, 6-10 భక్తిరంజని, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సూక్తి ముక్తావళి, 6-50 పొలం పనులు 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీతశకలం, 8-15 ఆంగ్లంలో వార్తలు 8-30 వయొలిన్, మ॥ 12 30 కార్మికులకార్యక్రమం,1-00 హైదరాబాద్‌పరె 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-50 తెలుగులో వార్తలు, 5-30 వయొలిన్, 5-55స్థానికప్రకటనలు, 6-00 ఆంగ్లంలో వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సంగీతం, 6-25 వ్యవసాయదారులకు 6-30 కల్పలత, 7-00 తెలుగులో వార్తలు, 7-15 పంట సీమలు, 7-45 సూఫీ నాటిక, 8-15 న్యూస్‌రీల్, 8-45 హిందీలో వార్తలు, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-30 అఖిలభారతం, 11-00 ఆంగ్లంలో వార్తలు, 11-05 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ -ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-25 వందేమాతరం, 6-30 భక్తిరంజని, 7-00 తెలుగులో వార్తలు, 7-15 చిత్రసీమ, 7-15 వయొలిన్, 8-00 హిందీలో వార్తలు, 8-15 ఆంగ్లంలో వార్తలు, 8-30 విజయవాడవలె మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 వయొలిన్, 1-30 ఆంగ్లంలో వార్తలు, 1-40 చిత్రసీమ, 1-50 తెలుగులో వార్తలు, 2-00 మీరు కోరిన పాటలు, 2-30 బాలానందం, 5-55 ప్రసారవిశేషాలు, 6-00 ఆంగ్లంలోవార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు, 6-25 వ్యవసాయదారులకు 6-30 గ్రామసీమలు, 7-00 తెలుగులో వార్తలు, 7-15 శాసనసభా సమీక్ష, 7-30 చిత్రసీమ, 7-45 సూఫీ నాటిక, 8-45 వార్తలు, 9-00 ఆంగ్లంలో వార్తలు, 9-15 సమస్యాపూరణం, 11-00 ఆంగ్లంలో వార్తలు, 11-05వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్—బి

283 మీ (1060 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 ఆంగ్లములో వార్తలు, 6-45 సుగంధసంగీత్, 8-00 సితార్; రా॥ 9-00 చిత్రపట్‌సే, 9-15 ఉర్దూలో వార్తలు, 9-30 ఉర్దూలో కార్యక్రమం, 10-30 జనగణమన ప్రసారసమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (7.20 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, మంగళధ్వని 6-30 నేటి కార్యక్రమ వివరణ, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 సంగీతామృతం 9-00 మెల్లిశై, 10-55 ఆంగ్లంలోవార్తలు, 11-55 మానిల కెయిదిగళ్, 1-30 చిత్రగానం, 1-40 వాద్యగోష్ఠి, సా॥ 5-30 సంగీతపాఠం, 6-00 విరామసంగీతం, 6-15 కార్యక్రమ వివరణ, 6-45 చిత్రగానం, 7-30 వ్యవసాయ దారులకు, 8-00 నాటిక, 9-00 ఆంగ్లంలోవార్తలు, 9-15 సంచికా కార్యక్రమం 9-30 అఖిలభారతకార్య క్రమం, 11-00 జనగణ మనప్రసార సమాప్తి.

పురపాలకసంఘ కార్యాలయము, మంచిర్యాల
ఆదిలాబాద్ జిల్లా

Roc No. 12/70-T తేది 3-3-1970.

నోటిఫికేషను

ది 7-2-1970 రోజున ప్రకటించబడిన నోటిఫికేషను నెంబరు 4727 తేదీ 3-2-70 నకు గల షెడ్యూలు "ఎ" మరియు "బి" లకు ఈ క్రింది విధముగా సవరణ చేయబడుచున్నది. కావున ఈ ప్రకటన చేసిన నెల రోజులలోపు ఈ క్రింది విధముగా విధింపబోవు ఆస్తి పన్నులపై ఆక్షేపణలుగాని, సలహాలుగాని మున్సిపలు కౌన్సిలు వారి విచారణ కొరకు మునిసిపలు సెక్రటరీ గారికి ఆఫీసు పనిచేయు గంటలలో దాఖలు చేసుకొనవచ్చును. ఈ నోటిఫికేషను ప్రకటించిన తేదీ నుండి నెలరోజులలోపు ఎట్టి అభ్యంతరములు రాకున్నచో ఈ నోటిఫికేషనులోని సవరింపబడిన షెడ్యూళ్ళలో తెలియపరచబడినట్టు కౌన్సిలుచే నిర్ణయింపబడిన టాక్సులకు ఎలాంటి అభ్యంతరములు లేవని భావింపబడును.

షెడ్యూలు — "ఎ"

ఆస్తి పన్ను : ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టము 1965 యొక్క 85 సెక్షను క్రింద మున్సిపలు సరిహద్దులలో దిగువ తెలియపరచబడిన రేట్లు మరియు గ్రేడ్ల ప్రకారము 1-4-70 నుంచి ఆస్తి పన్ను (భవనములపై) విధింపబడును.

1. మూల ధనము విలువపై గ్రేడెడ్ పద్ధతిని నిర్ణయించబడిన ఆస్థిపన్ను

(A)	మూల ధనము విలువ	రు. 15,000/— ల వరకు
	సాధారణ పన్ను	0-75 %
	లైటు టాక్సు	0-10 %
	మొత్తము	0-85 %
(B)	రు. 15001 నుంచి	రు. 30,000/— ల వరకు
	సాధారణ పన్ను	0-80 %
	లైటు టాక్సు	0-12 %
	మొత్తము	0-92 %
(C	రు. 30,000/- ల పైన	
	సాధారణ పన్ను	0-85 %
	లైటు టాక్సు	0-13 %
	మొత్తము	0-98 %

2) సంవత్సరపు అద్దె విలువ పై గ్రేడెడ్ పద్ధతి క్రింద నిర్ణయించబడిన ఆస్థి పన్ను.

a.	సంవత్సరపు అద్దె విలువపై	రు. 1,800/— ల వరకు
	సాధారణ పన్ను	15%
	లైటు టాక్సు	2%
	మొత్తము	17%
b.	రు 1,801 నుండి రు	3,600/— ల వరకు
	సాధారణ పన్ను	16%
	లైటు టాక్సు	2½%
	మొత్తము	18½%
c.	రు 3,600/— ల పైన	
	సాధారణ పన్ను	17%
	లైటు టాక్సు	3%
	మొత్తము	20%

లైబ్రరీ సెస్సు : ప్రతి పూర్తి అయిన ఆస్థిపన్ను ఒక్క రూపాయిపై 0-04 పైసలు.

షెడ్యూలు "బి"

ఖాళీస్థలములపై పన్ను:ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టము 1965 యొక్క సెక్షను 85 (3)(a) క్రింద వ్యవసాయము ఏసులకు ఉపయోగించని భూములు, భవనములను కలుపుకోకుండా సరిహద్దులుగా వుండిన భూములపై సంవత్సర పద్ధతిపై దిగువ తెలియపరచిన రేట్లు మరియు గ్రేడ్ల ప్రకారము ఆస్తిపన్ను 1-4-1970 నుండి విధింపబడును.

1. మూలధనము విలువపై గ్రేడెడ్ పద్ధతిని నిర్ణయించబడిన ఆస్థిపన్ను

(A)	మూల ధనము విలువ	రు. 15,000/—ల వరకు
	సాధారణ పన్ను	0—75%
	లైటు టాక్సు	0—10%
	మొత్తము	0—85%
(B)	రు 15,001 నుండి	రూ 30,000 ల వరకు
	సాధారణ పన్ను	0—80%
	లైటు టాక్సు	0—12%
	మొత్తము	0—92%
(C)	రు. 30 000/—ల పైన	
	సాధారణ పన్ను	0—85%
	లైటు టాక్సు	0—13%
	మొత్తము	0—98%

2. సంవత్సరము అద్దె విలువపై గ్రేడెడ్ పద్ధతి క్రింద నిర్ణయించబడిన ఆస్తి పన్ను :

a.	సంవత్సరపు అద్దె విలువపై	రూ 1,800/ల వరకు
	సాధారణ పన్ను	15%
	లైటు టాక్సు	2%
	మొత్తము	17%
b.	రు. 1,801 నుండి రూ 3,600/ ల వరకు	
	సాధారణ పన్ను	16%
	లైటు టాక్సు	2½%
	మొత్తము	18½%
c.	రు. 3,600/ ల పైన	
	సాధారణ పన్ను	17%
	లైటు టాక్సు	3%
	మొత్తము	20%

లైబ్రరీ సెస్సు : ప్రతి పూర్తి అయిన ఆస్తి పన్ను ఒక్క రూపాయిపై 0—04 పైసలు.

కె. బద్రినారాయణ బి. ఎ;
మున్సిపలు సెక్రటరీ,
మంచిర్యాల.

విపణి వీధి

ఖరీదయిన మార్కెట్

విజయవాడ, మార్చి 5—

పసిడి 1 కిలోగ్రాము	480-00
వెండి 1 కిలోగ్రాము	4-85
కొబ్బరికాయలు [1000]	
పిఠాపురంలో	640-00
పాలకొల్లులో	620-00
అమలాపురంలో	660-00

ధాన్యం (కొత్తది)

అక్కుల్లు	75 కి. గ్రా.	40-00
నెంబర్లు		—

బియ్యం

అక్కుల్లు (కొత్తవి)	100 కి. గ్రా	84-00
నెంబర్లు (పాతవి)		130-00

అపరాలు

కందులు	92-00
మినుములు	105-00
పెసలు	104-00
శనగలు	122-00
వేరుశనగకాయ	—
వేరుశనగ పప్పు	—
వేరుశనగ నూనె	466-80

మద్రాసు మార్కెట్టు

మద్రాసు, మార్చి 5—

వేరుశనగపప్పు	173-00
వేరుశనగ నూనె	460-00
వేరుశనగ పిండి	47-25
ఆముదం నూనె	300-00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, మార్చి 5— శ్రీ కె. జయప్రకాష్ రామ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ కింది విధంగా వున్నాయి. ఫోన్: నెం. (43989).

(ధరలు 100 కె. జి. లకు)

తెల్లజొన్నలు	70-00	80-00
చస్తి జొన్నలు	65-00	66-00
పచ్చ జొన్నలు	60-00	64-00
పసుపు	335-00	350-00
కందులు	105-00	110-00
చిన్న కందులు	—	—
ఎర్ర కందులు (చిన్నవి)	85-00	95-00
పెసలు	100-00	103-00
మినుములు	90-00	97-00
శనగలు	118-00	119-00
ఉలవలు	44-00	45-00
బెల్లం	38-00	55-00
నల్లలు	55-00	70-00
తైదులు	55-00	66-00
మొక్కజొన్నలు	60-00	61-00
మిరపకాయలు	375-00	485-00
చింతపండు	125-00	170-00
ఎల్లగడ్డలు	65-00	85-00









Printed and Published by K. L. N. Prasad at AndhraPrinters Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao.